# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 09 ఫిబ్రవరి2025

Digital Edition


## మీ సేవ దరఖాస్తుల్లో అసలు ట్విస్ట్ ఇదే!

ప్రజా గొంతుక డెస్క్ ప్రకటనలతో తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తుల స్వీకరణపై గందరగోళం నెలకొంది. కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు స్వీకరించాలని సంబంధిత ప్రభుత్వ శాఖ నుంచి ఆదేశాలు వచ్చాయని శుక్రవారం ప్రకటనలు వెలువడ్డాయి.అయితే, దీనిపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ శనివారం స్పష్టతనిచ్చింది.కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఉత్తర్వులే ఇవ్వలేదని పౌరసరఫరాల శాఖ తాజాగా వెల్లడించింది. ప్రజా పాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పంపించాలని 'మీ సేవ'ను కోరినట్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు.శుక్రవారం మీ సేవలో దరఖాస్తులు చేసుకోవచ్చనే వార్తలు రావడంతో.. శనివారం ఉదయం నుంచే ప్రజలు మీ సేవ కేంద్రాల వద్దకు బారులు తీరారు. దరఖాస్తులు చేసుకునేందుకు ప్రయత్నించారు. అక్కడ దరఖాస్తులు స్వీకరించకపోవడంతో గందరగోళం తలెత్తింది.ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఎన్నికల కమిషన్ నిలిపివేసిందనే ప్రచారం కూడా జరిగింది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం కూడా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియను ఎన్నికల కమిషన్ నిలిపివేయలేదని, పౌరసరఫరాల శాఖ గానీ, మీ సేవ కానీ తమను సంప్రదించలేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

తాజాగా, మీ సేవ కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించడం లేదని పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. అయితే, మార్పులు, చేర్పుల కోసం మీ సేవ ద్వారా ఇప్పటికే దరఖాస్తులు అందుతున్నాయని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. పలు ప్రకటనలతో ఆందోళనలకు గురవుతున్న ప్రజలకు స్పష్టమైన సమాచారాన్ని తెలియజేసేందుకు తాజాగా పౌరసరఫరాల శాఖ స్పందించినట్లు తెలుస్తోంది.




## తెలంగాణలో ఎప్పటికీ బీజేపీ అధికారంలోకి రాదు'

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఎప్పటికీ అధికారంలో రాదన్నారు పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మహేష్ గౌడ్ స్పందించారు.ఢిల్లీ ఫలితాలను చూసి తెలంగాణ బీజేపీ నాయకులు అమితానంద పడుతున్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం అనేది జరగదన్నారు.




## ఇకనైనా నేర్చుకుందాం...



ప్రజా గొంతుక డెస్క్ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పందించారు. ఎన్నికల ఫలితాల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఫలితాలు దీనిని ప్రతిబింబిస్తున్నాయని ఆమె అన్నారు.గెలిచిన వారందరికీ అభినందనలు తెలిపారు. మనం అట్టడుగు స్థాయిలో పని చేయాల్సి ఉంది. ఈ ఎన్నికల నుంచి నేర్చుకుని ముందుకు సాగాలన్నారు.

## 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బిజెపికి అధికారం

ప్రజా గొంతుక డెస్క్ హెూరాహెూరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించింది. 70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్క్ 36 స్థానాలను సునాయాసంగా దాటేసి 48 స్థానాలను గెలుచుకుంది.22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది. బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు చేపట్టబోతోంది.



## వాట్సాప్‌లోనే హాల్ టిక్కెట్లు

ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వం విద్యార్థులు తమ ఇంటర్మీడియట్ పరీక్ష హాల్ టిక్కెట్లను వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవడానికి వీలు కల్పించింది.చెల్లించని ఫీజుల కారణంగా ప్రైవేట్ సంస్థలు హాల్ టిక్కెట్లను నిలిపివేసినప్పుడు విద్యార్థులు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. లతద్వారా విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను సజావుగా పొందవచ్చు. ఎటువంటి భయం లేకుండా పరీక్షలకు హాజరు కావచ్చు.ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వాట్సాప్‌లో 9552300009 నంబర్‌కు సందేశం పంపడం ద్వారా వారి హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. భవిష్యత్తులో ఈ సేవను 10వ తరగతి విద్యార్థులకు కూడా విస్తరించే ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటించింది. ఇది ఏపీ రాష్ట్రంలోని వాట్సాప్ గవర్నెన్స్ వ్యవస్థలో భాగం.




## టీజీఎస్ ఆర్టీసీ గుడ్ న్యూస్

ప్రజా గొంతుక డెస్క్ ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మినీ జాతర ఫిబ్రవరి 12 నుంచి జరగనుంది. ఫిబ్రవరి 12 నుంచి 15వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఈ జాతర కొనసాగనుంది. కాగా సుమారు 2 నుంచి మూడు కోట్ల మంది జాతరకు వస్తారని ప్రభుత్వం భావిస్తోంది. దానికోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. ఈ క్రమంలో 9 నుంచి 16 వరకు మిని మేడారం జాతరకు టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు తెలిపింది. భక్తుల కోసం హన్మకొండ జిల్లా బస్ స్టేషన్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయభాను తెలిపారు.



## జగన్, కేజ్రీవాల్ ఒకేలా పాలన చేశారు

ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీ ఫలితాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఢిల్లీ ఫలితాలు చరిత్రాత్మకం అన్నారాయన. కేజ్రీవాల్ పాలనపై చంద్రబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.అదే సమయంలో మాజీ సీఎం జగన్ గురించి ప్రస్తావన తీసుకొచ్చారు. జగన్, కేజ్రీవాల్ ఒకేలా పాలన చేశారని చంద్రబాబు ధ్వజమెత్తారు. సంక్షేమం పేరుతో కొందరు బటన్ నొక్కి మాయమాటలు చెప్పారని విరుచుకుపడ్డారు. పొలిటికల్ కరప్షన్ చేశారని ఆరోపించారు.



# అమీర్అలీ ఫౌండేషన్ టీమ్ సేవలు అభినందనీయం..

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: హాలియా:ఫిబ్రవరి:08



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలో ఉపాధ్యాయులు షరిష్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు పంపిణీఅనుముల మండలం మధారిగూడేం గ్రామనికి చెందిన హౌస్ పెయింటర్ అమీర్అలీ టీమ్ తో కలిసి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నిస్సహాయులకు వృద్ధులకు ఫౌండేషన్ సభ్యులు మరియు మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు పంపిణీ చేయడం అభినందనీయం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు షరిఫ్ సార్, మాట్లాడుతూ అమీర్అలీ సేవలని నేను గత మూడు సంవత్సరాల నుండి గమనిస్తున్నాను హౌస్ పెయింటర్ గా తన పని చేసుకుంటూ మంచి టీమ్ తో నిస్సహయులకు నిరాశ్రయులైన వృద్ధులకు సహాయం చేస్తూ నేటి యువతకి మార్గదర్శకంగా ఉండటం అభినందనీయం కేవలం తన వాట్సాప్ స్టేటస్ చూసి ఈ నిరుపేద కుటుంబం కోసం సహాయం అందించిన ప్రతి ఒక్కరు గొప్ప మనసున్న మారాజులే అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి సేవకార్యక్రమం కి నా సహయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలుపుతున్నాను అన్నారుఈ కార్యక్రమం లో పాల్గొన్న ఏడుకొండలు మాట్లాడుతూ తాను సహాయం అందించడమే కాకుండా తన వాట్సాప్ స్టేటస్ ద్వారా సేవమార్గం లో కొందరికి స్ఫూర్తినిస్తూ వాళ్లు పంపే వంద రూపాయలు అయినా నిస్సహాయ కుటుంబం కోసం అమూల్యమైనదిగా భావించి వారికి అందజేయడం జరుగుతుంది అన్నారు అమీర్అలీ మాట్లాడుతూఈరోజు నాకు ప్రత్యేకమైనదిమధ్యాహ్నం పూట అనారోగ్యంతో బాధపడుతున్న ఒక కుటుంబంకి చేయూతగా చిరు సహాయం అందించాలనే సంకల్పం తో వాట్సాప్ స్టేటస్ పెట్టానుకేవలం రెండు గంటల సమయం లో బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు నా మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో సేకరించి అందుబాటులో ఉన్న మిత్రుల ద్వారా మరియు నాకు విద్యార్థి దశలోచదువు చెప్పి విద్యా బుద్దులు నేర్పించిన మా క్లాస్ టీచర్ షరిఫ్ సార్ చేతులమీదుగా ఆ నిరుపేద కుటుంబానికి అందిచటం జరిగింది మనం చేసే సేవా కార్యక్రమాలు మూడు సంవత్సరాలుగా గమనించి ఈరోజు ప్రత్యక్షంగా పాల్గొని మమ్మల్ని అభినందించారు ఆ కుటుంబానికి భవిష్యత్తు లో తనవంతుగా సాయం అందిద్దామని మాట ఇవ్వడం జరిగింది థ్యాంక్యూ షరిఫ్ సార్ మీ అడుగుజాడల్లో నడవాలని మీ ఆశీస్సులు మా సభ్యులకు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమం లో గౌస్, బాబక్రిష్ణ ,షఫీ , తదితరులు పాల్గొన్నారు

## జిహెచ్ఎంసి కోరల్లోంచి సూరం చెరువుకు విముక్తి

తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్క గూడ మునిసిపాలిటీ లోని సూరం చెరువులో (కేఎల్ఆర్) కు సంబంధించినదని రియలేస్టేట్ వ్యాపార సంస్థ "గిగా" పేరుతో సూరం చెరువులో భారీ వెంచర్ వేశారని ?,ఆ వెంచర్లో కబ్జాకు గురైన సూరం చెరువుకు సంబంధించిన భూమిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను ఈరోజు ఉదయం 4:30 నుండి హైడ్రా అధికారులు కూల్చివేత కార్యక్రమం కొనసాగిస్తున్నారు.

## చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం... జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

జిల్లాలోని అన్ని సంక్షేమం పాఠశాలలు వసతిగృహాల్లో మెనూ పగడ్బందీగా మలు నర్సాపూర్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల వసతి గృహంలో ఉదయం విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)



చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల వసతి గృహంలో శుక్రవారం రాత్రి బస చేసిన కలెక్టర్ ఉదయం అల్పాహారం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. మెనూ పకడ్బందీగా అమలులో సంతృప్తి వ్యక్తపరిచారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, జీవితంలో ఏలాంటి ఉద్యోగం చేయాలి, ఏం అవ్వాలి అనుకుంటున్నారు, తల్లిదండ్రుల ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్, పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి గుణాత్మక విద్య అందిస్తున్నామన్నారు. కంప్యూటర్ యొక్క ప్రయోజనాలు, మారుతున్న టెక్నాలజీ వలన పిల్లలకు మంచి, చెడు గురించి కలెక్టర్ వివరించారు. జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకోవాలని అన్నారు. లక్ష్యం సాధన దిశగా మన ప్రయాణం చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, గిరిజన గురుకుల. వసతి గృహ ప్రిన్సిపల్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామ.మహేందర్ రెడ్డిని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

మహేశ్వరం నియోజకవర్గం కార్యదర్శిగా మహేందర్ రెడ్డి
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సామ మహేందర్ రెడ్డిని నియోజకవర్గ కార్యదర్శిగా నియమించడం జరిగింది నేడు మహేందర్ రెడ్డిని జిల్లెలగూడ, సత్యసాయినగర్ కు, చెందిన బొప్పుడి గోపాల్, సాయి నగర్ కాలనీకి చెందిన ప్రవీణ్ రెడ్డి, శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు

## ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయం

డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయి - శ్రీరాములు అందెల ప్రజాగొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్):




ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అక్కడ ప్రజలు అద్భుతమైన తీర్పునిచ్చారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్ హామీలను ప్రజలు నమ్మలేదని ఆప్ మరియు కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో తాజా ఫలితాలను బట్టి అర్థమవుతోందన్నారు. ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో విజయం సాధించడం హర్షనీయం అని కాంగ్రెస్ మరియు ఆప్ ఎన్ని రకాలుగా ప్రచారాలు చేసిన ప్రజలు తిరస్కరించి డబుల్ ఇంజన్ సర్కార్ కావాలనుకున్నారని, గత పార్లమెంట్ ఎన్నికల్లోను ఢిల్లీ ప్రజలు బిజెపి కి పూర్తి మద్దతుని ఇచ్చారని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని ఈసందర్భంగా తెలియజేశారు.

## అధ్వానంగా మురికి కాలువలు నిర్వహణ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:08



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామంలో మురికి కాలువలో అధ్వానంగా తయారైనాయి.గత కొన్ని నెలలుగా మురికి కాలవలు పూడిక తీయించకపోవడంతో పూడిపోయి కంపు కొడుతున్నాయని సిపిఎం ముకుందాపురం గ్రామ శాఖ కార్యదర్శి మలికంటి చంద్రశేఖర్, పాలోజుసుదర్శన్ లు పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా సిబ్బందికి,పంచాయతీ కార్యదర్శి చెప్పిన ప్రయోజనం లేకుండా పోయిందని వారన్నారు. కాలువలు పూడిపోయి మురుగునీరు బజార్లో వెంటా పారుతున్నాయని వారన్నారు. దుర్గంధవాసన తట్టుకోలేక ప్రజలు ముక్కులు మూసుకొని వెళ్తున్నారని, అధ్వానంగా తయారైన మురికి కలలను పట్టించుకునే నాధుడు లేదని ప్రజలు వాపోతున్నారు. మురికి కాలువలు అద్వానంగా తయారై దోమలకు నిలయంగా మారి ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని, వెంటనే స్పందించి మురికి కాల్వలను శుభ్రం చేయించాలని, లేకుంటే గ్రామపంచాయతీ ముందు ధర్నా నిర్వహిస్తామని వారి సందర్భంగా హెచ్చరించారు. వారి వెంట డి వై ఎఫ్ ఐ మండల నాయకులు పరిపూర్ణచారి, ఆవుల శ్రీనివాసరెడ్డి రావుల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సబితమ్మ నా కుమారుడి పెళ్లికి రావాలి

మాజీమంత్రి సబితా ఇంద్ర రెడ్డికి శుభలేఖను అందజేసిన మాజీ సర్పంచ్
ప్రజాగొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుమిత్ర రాంరెడ్డి కుమారుడి సాయికృష్ణారెడ్డి వివాహ మహోత్సవ వేడుకకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి రావాలని.. మాజీ సర్పంచ్ శుభలేఖను అందజేయడం జరిగింది. ఈనెల 13వ తేదీన జరగనున్న శుభకార్యానికి రావాలని ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు

## అంతక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన బొంపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు...

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రాములు..ఈ రోజు అనారోగ్యంతో బాదపడుతూ మరణించడం జరిగింది.ఈ విషయాని తెలుసుకున్న బొంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.. వారి కుటుంబానికి ప్రగడా సానుభూతి తెలిపి..కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు..ఈ సందర్భంగా వారు అంత్యక్రియల కు 5000 రూ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు నర్సింహ రెడ్డి,మాజీ సర్పంచ్ సురేష్,మాజీ ఎంపీటీసీ వెంకట్ కార్యకర్తలు బాల్రాజు,చంద్రశేఖర్,రాములు,బషీర్,రమేష్ మహేష్,ఇంతయాజ్,కృష్ణ,నర్సింలు,మల్లయ్య,కుమ్మరి జంగయ్య,కుమ్మరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు..

## రామకృష్ణాపూర్ లో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్న బిజెపి శ్రేణులు

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్



పట్టణంలో శనివారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ఠాగూర్ దన్ సింగ్ ఆధ్వర్యంలో సూపర్ బజార్లో టపాకాయలు కాలుస్తూ స్వీట్లు పంచినారుసీనియర్ నాయకులు ఆరు ముళ్ళ పోషం.మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీలో ఎన్నికల్లో ఎవరు ఊహించిన విధంగా భారతీయ జనతా పార్టీ బిజెపి ఘన విజయం సాధించిందని 12 ఏళ్ల ఆమ్ ఆద్మీ పార్టీ పాలనకు ఢిల్లీ ప్రజలు చర్మ గీతం పాడాలని వారు పేర్కొన్నారు పట్టణ అధ్యక్షులు ఠాగూర్ధన్ సింగ్ మాట్లాడుతూ ఢిల్లీలో ప్రధాన నందిని మోడీ డబల్ ఇంజన్ సర్కార్ నినాదం గట్టిగా పని చేసిందని ఎన్నడూ లేని విధంగా బిజెపికి దళిత ఓబీసీ ఓటర్లు మద్దతు లభించిందని వారు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్ నాయకులు వైద్య శ్రీనివాస్. ఓరుగంటి సాయి కృష్ణ.సంతోష్ రామ్ నాయక్. మోత్కూరి దేవేందర్. పాకాల ప్రభాకర్.కేదారి. తదితరులు పాల్గొన్నారు

## పర్యాటకుల కోసం నిర్మించే కాటేజీల పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజా గొంతుక (మెదక్ జిల్లా ప్రతి నిధి)



నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ సమీపంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటకుల కోసం నిర్మిస్తున్న కాటేజీ నిర్మాణ పనులను సంబంధిత ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, లతో కలిసి శనివారం ఉదయం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతూ ప్రకృతి రమణీయతను ఆకలింపు చేసుకుని పర్యాటకుల మదిని ఆకర్షించే చూడ చక్కని ప్రదేశాలు కలవని ఇందులో అర్బన్ ఫారెస్ట్ పార్క్ చూడ చక్కని ప్రదేశమన్నారు. పర్యాటకుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని కాటేజీలు నిర్మాణం చేపట్టి ఉపయోగంలోకి తీసుకువచ్చినట్లయితే ఆదాయ మార్గాలు మెండుగా ఉంటాయని తెలిపారు. మొత్తం 32 కాటేజీలు నిర్మాణం చేపట్టగా ప్రస్తుతం పది కాటేజీలు నిర్మాణం పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నాయని 22 నూతనంగా వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయన్నారు. నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాధవి లత, సంబంధిత అటవీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ మనదే గల్లి మనదే

మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ మహేశ్వరం చేవెళ్ల పార్లమెంట్ బిజెపి పార్టీ ఇన్చార్జ్ కుండే వెంకటేష్ 27 సంవత్సరాల తర్వాత 43 పైచిలుకు అసెంబ్లీ సీట్లతో భారతదేశ రాజధాని ఢిల్లీలో బిజెపి చారిత్రాత్మకమైన విజయం ప్రజాగొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



అవినీతిలో కురుకపోయి ఢిల్లీ 2025 అసెంబ్లీ ఎన్నికల్లో కుప్పకూలిన ఆప్ కేజ్రీవాల్ చీపురు పార్టీ ఎప్పటిలాకనే చేతులెత్తేశిన చేయి గుర్తు పార్టీ శూన్యంఊహించినట్టుగానే అవినీతిలో కూరుకపోయిన ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ గత మూడు పర్యాయాలుగా అభివృద్ధికి దూరంగా ఉంటూ కనీసం రోడ్లు తాగునీళ్లకు సైతం ఢిల్లీ ప్రజలు అవస్థ పడుతుంటే మద్యపానమే ఆధాయంగా భావించి లిక్కర్ స్కాంలో జైలు పాలై ప్రజల సహనాన్ని పరీక్షించి ఈనాటి ఎన్నికల్లో దేశ రాజధాని ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ పార్టీకి యొక్క ఓటు ద్వారా సరైన గుణపాఠం నేర్పారు ఈ యొక్క ఢిల్లీ ఎన్నికలు రానున్న అన్ని రాష్ట్రాల ఎన్నికలకు ఒక దిక్సూచిగా నిలవబోతుందని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బిజెపి సత్తా చాటుతుందని బిజెపి నాయకులు చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ కుండే.వెంకటేష్ తెలియజేశారు..

## భద్రాచలం లో న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సోందే వీరయ్య మాట్లాడుతూ ఏజెన్సీలో తరతరాలుగా ఆనిసివేత దోపిడీకి గురవుతూ వస్తున్న ఆదిమ జాతుల కోసం భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల ఏర్పాటు. చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆదిమ జాతుల తరపున కోరుచున్నాము.అడవి జాతుల స్థితిగతుల పట్ల క్షుణ్ణంగా అవగాహన కలిగిన సీతమ్మ తల్లిలా కొలువుతీరిన ప్రభుత్వ అధినేత పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ధనసరి సీతక్క భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం.వెంకటరావు ప్రత్యేక చొరవ చూపి పూనుకోవాలని ఈ సందర్భంగా కోరుచున్నాము యొక్క కార్యక్రమంలో జి.ఎస్.పిరాష్ట్ర కార్యదర్శి పూనెంసాయి ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్ చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పునేం వరప్రసాద్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని కొయ్యలగూడెం స్థానిక ఎన్నికల ఇన్చార్జిలు కాసర్ల శ్రీనివాసరెడ్డి సామకూ రయాదయ్య పిలుపునిచ్చారు.శనివారం రోజు కొయ్యలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, కాసర్ల శ్రీనివాసరెడ్డి సామకూర యాదయ్యపాల్గొని మాట్లాడారు ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకెళ్లాలి అన్నారు.పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే కార్యకర్తలు పని చేశారో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచి అభ్యర్థులు గెలుపు కోసం అదే విధంగా పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం కన్వీనర్ మాచర్ల సంతోష్ రామాలయం చైర్మన్ కొలను మధు చౌటుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఏలే మురళి.గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి గుర్రం రాఘవేంద్ర .ఎర్రగుంట సర్వయ్య .నర్సింహా. భాస్కర్.అశోక్. పురుషోత్తం.వాసుదేవ్.ఏలే శ్రీను.పుండరికం. రాధ.శ్రీను.మరియు గ్రామ ముఖ్య నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన పాశం గోపాల్ రెడ్డి..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపొడు..

గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన మోపురి యాదగిరి రెడ్డి- పున్నమ్మ దంపతుల కనిష్ట కుమారుడు రవీందర్ రెడ్డి- ధరణి ల వివాహ మహొత్సవం శనివారం కొప్పోలు క్రాంతి ఫంక్షన్ హాల్ నందు జరిగింది ఈ వివాహ మహొత్సవానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆశ గోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో మేకల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెప్షన్ వేడుకకి హాజరైన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: ఫిబ్రవరి: 08



నల్లగొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం,నిడమనూరు మండలం.....ఊట్కూరు గ్రామ వాస్తవ్యులు అయినటువంటి పాములూరి నరసింహ్మాచారి-హైమావతి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై వధూవరులు భీష్మాచారి-సహాస్ర లని ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొన్నారు...ఈ కార్యక్రమంలో చామల మధుసూదన్ రెడ్డి,ఊట్కూరు యూత్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## ఎంఎస్ డిజిటల్ ఫోటో స్టూడియో ప్రారంభోత్సవంలో పాల్గొన్న

తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, వెల్జాల్ గ్రామంలో నూతనంగా ప్రారంభమైన ఎంఎస్ డిజిటల్ ఫోటో స్టూడియోను సందర్శించి, స్టూడియో యజమాని సాయిను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో ఇలాంటి ఆధునిక డిజిటల్ ఫోటో స్టూడియోలు ఉండడం యువతకు ఉపయుక్తంగా ఉంటుందని, ఉత్తమ సేవలందిస్తూ విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, ఇతర స్థానిక ప్రముఖులు పాల్గొని కొత్త స్టూడియో ప్రారంభానికి సాక్ష్యమయ్యారు.

## బీజేపీ కార్యకర్త గుండెమోని మల్లేష్ అమ్మ గారి అకాల మృతి నివాళులర్పించిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో





కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త గుండెమోని మల్లేష్ అమ్మ, తేది 07 ఫిబ్రవరి 2025, రాత్రి 8 గంటలకు పరమపదించారు. ఈ విషాద సమయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆమె భౌతికకాయానికి పూలమాలలు సమర్పించి, కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కొత్తూరు మండల అధ్యక్షుడు అత్తాపూర్ మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్లవోలు ప్రతాపరెడ్డి, హరికృష్ణ చారి, శ్రీధర్ చారి, కొండల చారి, భైరమోయి నరసింహ, పలుగూడం నవీన్, రంగాపూర్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.మల్లేష్ అమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని తట్టుకుని కోలుకోవాలని ప్రతి ఒక్కరు ప్రార్థించారు.

## నందికొండ మున్సిపాలిటీ లో ఉరి వేసుకుని యువకుడి మృతి


(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: ఫిబ్రవరి: 08



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ నాలుగవ వార్డు ఇంటి నెంబర్ ఈ /428 కు చెందిన బండ్ల సందీప్ కుమార్ తండ్రి పేరు రంగయ్య అనే యువకుడు శుక్రవారం అర్ధరాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని చనిపోయాడని మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, వివరాలు తెలియాల్సి ఉందని నాగార్జునసాగర్ టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్ తెలిపారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి మనమరాలు


వివాహ వేడుకలో పాల్గొన్న సిపిఐ నాయకులు
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి మనమరాలి వివాహ వేడుకలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవెం శంకర్, ఆందోతు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి తదితరులు పాల్గొని నవదంపతులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కే. శ్రీనివాసరెడ్డి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వివాహం ఆనందోత్సాహంగా జరిగిందని పేర్కొన్నారు.

# కెసిఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు- కడారి అంజయ్య యాదవ్

(ప్రజా గొంతుక న్యూస్- ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: ఫిబ్రవరి :08



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ఒక ప్రైవేటు కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్ హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలోని ప్రజలందరూ కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, గతంలో బిఆర్ఎస్ పార్టీ హయాంలోని నందికొండ మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నందికొండ మున్సిపాలిటీకి ఒక్క రూపాయి కూడా నిధులు రాలేదని అన్నారు కేసీఆర్ ప్రభుత్వంలో వచ్చిన బడ్జెట్ తోనే ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని తెలిపారు ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు బడ్జెట్ తీసుకువచ్చి నందికొండ మున్సిపాలిటీ పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి చూపాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రమేష్ జి, జి ఎల్ ఎం రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, పోలేని రామచంద్రం, కాంపల్లి రామస్వామి, పల్లవోలు శీను, చంద్రమౌళి,కందగట్ల వీరయ్య,లక్ష్మణ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ తాండ హనుమాన్ దేవాలయ గోపుర నిర్మాణానికి రూ.10 లక్షలు విరాళం మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



భగవంతుడి కృప భక్తులందరికీ ఉండాలని మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తాండాలో మాజీ ఉపసర్పంచ్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన హనుమాన్ దేవాలయ గోపురం, పునర్నిర్మాణానికి ఆయన రూ. 10,00,000/- (పది లక్షలు) విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, భక్తుల ఆధ్యాత్మికాభివృద్ధికి ఆలయ నిర్మాణం ఎంతో ముఖ్యమని, భగవంతుడి ఆశీస్సులతో ఈ పుణ్య కార్యక్రమానికి తన వంతు సహాయం అందించానని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని దైవ కార్యక్రమాలకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రవి నాయక్, కట్న రాజు, రాందాస్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ దయ్యాల మల్లేష్, నరసింహారెడ్డి, జయేందర్ రెడ్డి, బోకుల రాజు, ఆ రాములు గౌడ్, శ్రీరాములు, దయానంద రెడ్డి, రాజు నాయక్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ పాండు, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు శంకర్ నాయక్, తులసి రామ్, మన్య నాయక్, వెంకటేష్ నాయక్, సోమ్లా నాయక్, విష్ణు నాయక్, జగన్ నాయక్, నరేష్ నాయక్, శంకర్ నాయక్, సాయి, నరేష్, సుధాకర్, నరసింహ, రాధ్య నాయక్, దాసు నాయక్, పాండు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఓటమి కన్నా బిజెపి గెలుపే కేటీఆర్ కు శునకానందం

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు)
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి కన్నా బిజెపి గెలుపు కేటీఆర్ కు చాలా ఆనందం కలిగిస్తుందని 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి యూసుఫ్(తబ్బు)విమర్శించారు.కేటీఆర్ తనపై ఉన్న కేసుల నుంచి విముక్తి పొందాలని బిజెపికి భజన చేస్తున్నారని ఎద్దేవా చేశారు దేశాన్ని ఏలుదామని పార్టీ పేరు మార్చు కొని టిఆర్ఎస్ ఢిల్లీ ఎన్నికల్లో సమయంలో ఎక్కడికి పోయిందని అన్నారు మహారాష్ట్రలో బిజెపి గెలిస్తే తెలంగాణలోని బిఆర్ఎస్ నాయకులు శునకానందం పొందారని ఎండి.యూసుఫ్(తబ్బు)తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# బీఆర్ఎస్ కాంగ్రెస్ బహిరంగ చర్చకు సిద్ధమైన రాజా వరప్రసాద్

షాద్‌నగర్, ఫిబ్రవరి 00(ప్రజా గొంతుక )



“ఎనీ టైమ్.. ఎనీ సెంటర్ రెడీ!” అంటూ బీఆర్ఎస్ నేత రాజా వరప్రసాద్ కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. కాంగ్రెస్ నాయకుల సవాల్‌ను స్వీకరించిన ఆయన, బీఆర్ఎస్-కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు.తాను ఒక్కడిగానే వస్తానని, కాంగ్రెస్ నుండి ఎవరైనా, ఎంతమందైనా చర్చకు రావచ్చని స్పష్టం చేశారు. “అధికారం ఉందని ఇష్టారీతిగా మాట్లాడటం సరికాదు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు” అని కాంగ్రెస్‌ను హెచ్చరించారు.“రౌడీ రాజకీయం”కాంగ్రెస్ వైఖరిని తప్పుబట్టిన రాజావరప్రసాద్‌కాంగ్రెస్ పార్టీ మొదటినుంచీ “రౌడీ రాజకీయం” చేస్తున్నదని రాజావరప్రసాద్ ఆరోపించారు. తాను వాస్తవాలను ప్రతిబింబించేలా మీడియా సమావేశాల్లో,వరించినప్పుడు, కాంగ్రెస్ పార్టీ దాడులకు దిగుతుందని చెప్పారు.”దేహశుద్ధి అంటే అందరికీ అర్థం తెలుసు, దానికి కూడా సిద్ధం. ప్రజల ప్రాంత అభివృద్ధి కోసం ప్రాణం పెట్టడానికైనా నేను వెనకాడను” అని అన్నారు.”13 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది?”తాను 13 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి చర్చించడానికి సిద్ధమని తెలిపారు. కాంగ్రెస్ నేతలు లెక్కలతో రావాలని, తాను ఒంటరిగా లెక్కలతో వస్తానని ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షాలను బెదిరించే రాజకీయాలు చేస్తోందని, ప్రజలు దీన్ని సహించరని హెచ్చరించారు. కొందరు బచ్చగాళ్లతో తనపై ఆరోపణలు చేయిస్తున్నారని ఆరోపించారు.”నన్ను ఎక్కడినుండో బెదిరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ, నేను ఎక్కడైనా విచారణ ఎదుర్కొనేందుకు సిద్ధమే!” అని రాజా వరప్రసాద్ ధ్వజమెత్తారు.తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని, కాంగ్రెస్ పార్టీ సమయం, వేదికను నిర్ణయించాలని కోరారు. “మీరు ఎంతమందైనా రండి.. నేనొక్కడినే వస్తా!” అని మరోసారి సవాల్ విసిరారు.

# హాలియా మొబైల్ షాప్ యజమానులు నూతన కార్యవర్గం ఎన్నిక

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: హాలియా: ఫిబ్రవరి :08





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మొబైల్ షాప్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఎన్నుకున్న హాలియా మొబైల్ షాప్స్ యజమానులు అధ్యక్షుడుగా చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డిని, ఉపాధ్యక్షులుగా నామ శివ, మత్రి సత్యనారాయణ, రవి ను ఎన్నుకున్నారు,కోశాధికారిగా గౌరు శీను ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది...

# తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలి


ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



రెడ్డి సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ బస్టాండ్ ఎదుట తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దగ్ధం చేసిన రెడ్డి సంఘం.రెడ్డి సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలపై రెడ్డి సంఘం చౌటుప్పల్ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. స్థానిక మార్కెట్ యార్డు నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామంలో శాంతియుత వాతావరణంలో తరాల నుండి అన్ని వర్గాలతో సంబంధాలు కలిగిన రెడ్డి వర్గాలను తీన్మార్ మల్లన్న దూషించడం దారుణమని అన్నారు. గ్రామాల్లో వరుసలతో పెట్టి పిలుచుకునే సంప్రదాయం రెడ్డి లకు ఉంది. కేవలం రాజకీయ లబ్ధి కోసమే తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. రెడ్డిలు తెలంగాణ వాసులు కాదని అన్న మాటలపై రెడ్డి సంఘం నాయకులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. అనేక సామాజిక ఉద్యమాలకు రెడ్డిల నాయకత్వం వహించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని అన్ని వర్గాలతో కలిసి నాటి నిజం పై పోరాడిన చరిత్ర రెడ్డి సామాజిక వర్గ నాయకులకు ఉందని అన్నారు. సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలంటే మంచి చేశారు. పోలీసులు కూడా తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా ప్రతినిధిగా ఆదర్శంగా ఉండాల్సిన తీన్మార్ మల్లన్న ప్రజా ప్రతినిధి వ్యవస్థకే మచ్చ తెచ్చిన వ్యక్తి అని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలతో గెలిచిన తీన్మార్ మల్లన్న తక్షణమే ఎమ్మెల్సీ ప్రజలకు రాజీనామా చేసి తిరిగి పోటీ చేయాల్సిన డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న నోరు అదుపులో పెట్టుకోకపోతే తెలంగాణ సమాజం తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, చింతల దామోదర్ రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, మెట్టు మహేందర్ రెడ్డి కందాల జంగారెడ్డి, చింతల సుధాకర్ రెడ్డి, ఏనుగు మాధవరెడ్డి, మునగాల శివాజీ రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి యానాల రాజశేఖర్ రెడ్డి, పిసాటి రవికాంత్ రెడ్డి, బోరిం వెంకట్ రెడ్డి, సురకంటి శంకు రెడ్డి, సుర్కంటి వెంకట్ రెడ్డి, బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మునగాల మహిపాల్ రెడ్డి,ఒక్క విక్రం రెడ్డి, ఆర్జాల అంజిరెడ్డి, సింగిరెడ్డి ప్రదీప్ రెడ్డి, సుర్కంటి భగవంతు రెడ్డి, కొంతం బుచ్చిరెడ్డి, పల్లె భాస్కర్ రెడ్డి, సాయి రెడ్డి బుచ్చిరెడ్డి, కందగట్ల పద్మారెడ్డి, సుర్కంటి శ్రీధర్ రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, నారెడ్డి రాజారెడ్డి, భీమిడి బాల్రెడ్డి, కొంతం సీతారాం రెడ్డి, రమణారెడ్డి, గూడూరు నవీన్ రెడ్డి, ఎడ్ల నవీన్ రెడ్డి, చిమ్ముల కృష్ణారెడ్డి, కొసనం రాకేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మక విజయం

డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయిబిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అక్కడ ప్రజలు అద్భుతమైన తీర్పునిచ్చారని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ పేర్కొన్నారు.రాహుల్ గాంధీ,అరవింద్ కిజ్రివాల్ హామీలను ప్రజలు నమ్మలేదని ఆప్ మరియు కాంగ్రెస్ పై ఎంత వ్యతిరేకత ఉందో తాజా ఫలితాలను బట్టి అర్థమవుతోందన్నారు.ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో విజయం సాధించడం హర్షనీయం అని కాంగ్రెస్ మరియు ఆప్ ఎన్ని రకాలుగా ప్రచారాలు చేసిన ప్రజలు తిరస్కరించి డబుల్ ఇంజన్ సర్కార్ కావాలనుకున్నారని,గత పార్లమెంట్ ఎన్నికల్లోను ఢిల్లీ ప్రజలు బిజెపి కి పూర్తి మద్దతుని ఇచ్చారని గుర్తు చేశారు.డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని ఈసందర్భంగా తెలియజేశారు.





# చీకోటి రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన చీకోటి రమేష్ గారు అకాల మరణం చెందారు.వారి కుటుంబానికి మాజీ మార్కెట్ ఛైర్మన్ బాల్దే సిద్దిలింగం 50 కేజీల బియ్యం అందజేశారు.అలాగే గ్రామ భారాస యువజన నాయకులు పాశం రాజిరెడ్డి తన వంతు సహాయంగా 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.అదేవిధంగా గంగరబోయిన కరుణాకర్ తనవంతు ఆర్థిక సహాయం చేశారు.పెద్దమనసుతో ఆ కుటుంబానికి చేసిన ఆర్థిక సహాయానికి వాల్మీకి బోయల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# నిన్న రైలు ప్రమాదంలో గాయపడిన అరవింద్ కు అండగా నిలిచినా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



నిన్న రైలు నుండి ప్రమాదవ శాత్తు జారిపడి రెండు కాళ్లకు తీవ్ర గాయల పాలైన పరకాల కు చెందిన అరవింద్ యొక్క ఆరోగ్య పరిస్థితిని వారి కుటుంబ బంధువులు ట్విట్టర్ వేదికగా (%శ%) లో కేటీఆర్ కి సమస్యను తెలుపగా వెంటనే ఈ విషయం పై స్పందించి కేటీఆర్ గార్డియన్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న అరవింద్ కి 50,000 రూపాయలు ఆర్థిక సహాయం ను తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందచేశారు.

# మల్కాపురం హైస్కూలు ఫిజికల్ డైరెక్టర్ భావనకు డాక్టరేట్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



దేవరకొండ మండలం పడమటిపల్లి తండా కు చెందిన అన్నలూరి భావన ఏ పాత్లావత్ బుజ్జి, గిరిజన బాలికలలో ప్రథమంగా ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఫిజికల్ ఎడ్యుకేషన్ లో హైస్కూలు బాలికల శిక్షణ, ఆటలలో మెరుగు పరచడం"లి పై డాక్టరేట్ తీసుకున్నారు. ప్రస్తుతం మల్కాపూర్ జడ్పీ హై స్కూల్ నందు ఫిజికల్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ మరియు సీనియర్ ప్రొఫెసర్ మరియు డీన్, ఫాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్, ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ ఎల్ బి లక్ష్మీకాంత్ రాథోడ్ మార్గదర్శకత్వంలో పిఎచ్డి పూర్తి చేయటం జరిగింది. శ్రీమతి భావన గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉత్తమ ఉపద్యాయిని గా అవార్డ్ తీసుకొన్నారు. చిన్నతనం నుండి క్రీడలపై మక్కువ గల భావన తాను స్వయంగా పలు జాతీయ క్రీడలలో పాల్గొనటమే కాకుండా, తన 24సంవత్సరాల సర్వీసులో దాదాపు 50 పైన తన విద్యార్థులను జాతీయ క్రీడలకు, 1000 పైగా విద్యార్థిని, విద్యార్థులను రాష్ట్ర స్థాయి క్రీడలకు పంపి పోరోత్సహించారు. తన డాక్టరేట్ పూర్తి చేయటం లో సహకరించిన తల్లిదండ్రులకు, బంధు మిత్రులకు, గురువులకు, పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి.

ఎండి. జహంగీర్ వలిగొండ ఫిబ్రవరి 8 ప్రజా గొంతుక ప్రతినిధి.




త్వరలో రాబోతున్న స్థానిక సంస్థలు ఎన్నికలకు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు వలిగొండలోశనివారం సిపిఎం మండల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మరింత ప్రజల్లోకి వెళ్తూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని నిర్దేశం చేశారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కర్ణకంటి యాదయ్య, దుబ్బ లింగం, కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య, బూడిద మణెమ్మ, నాయకులు పల్సంస్వామి,, పలుసం లింగం,దయ్యాల మల్లేశం,సిర్పంగి శ్రీరాములు,,రాదారపు మల్లేశం,,రాపోతు వెంకులు,కొలగాని వెంకటేశం,కొమ్ము స్వామి,ఏటెల్లి నర్సింహా,కండకట్ల సాయిరెడ్డి,,వేముల లక్ష్మయ్య, ధ్యానబోయిన యాదగిరి,పిట్టల అంజయ్య,పెద్దగోని బీమరాజు,పోలేపల్లి స్వామి,వేముల అమరేందర్,, భూపతి రాములు, తదితరులు పాల్గొన్నారు,

# బీజేపీ కి జై కొట్టిన ఢిల్లీ ప్రజలు , సంబరాలు జరుపుకున్న నర్సంపేట బిజెపి శ్రేణులు

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 08 ఫిబ్రవరి 2025.



భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ గారి ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్ చౌరస్తాలో ఈరోజు ఢిల్లీ ఫలితలలో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలలో ముందజలో వుండి ఢిల్లీ పీఠం కైవసం చేసుకొన్న సందర్భంగా బిజెపి శ్రేణులు స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచుతూ, బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు.అనంతరం మాట్లాడుతూ....అప్ పార్టీని చీపురుతో సహా ఉడ్చేసిన ఢిల్లీ ఓటర్లుఢిల్లీ ప్రజలకు నా ప్రత్యేక ధన్యవాదాలు???? ఇది ప్రజాస్వామ్య విజయం....! మీ మద్దతుతో ఢిల్లీ భవిష్యత్తు మరింత అభివృద్ధి చెందుతుంది. భారత ప్రధాని నరేంద్ర మోడీ గారితో నే మేమంతా అని చాటిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. ......డిల్లీ ప్రజలు చీపిరితో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అన్నారు ఈ కార్యక్రమంలో.... భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహా రాములు, రూరల్ మండలం అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామచందర్ సీనియర్ నాయకులు రవీందర్ సింగ్ (చిన్న ), కోమల్ రెడ్డి, లక్ష్మీనారాయణ,మురహరి విజయ్, బీజేవైఎం నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ శివంజన్ సింగ్,మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ విజయ్ సింగ్,వల్లాజీ నరేందర్, బిజెపి పట్టణ కోశాధికారి పొనుగోటి రవీంద్ర చారి, బూత్ అధ్యక్షులు ముత్యం శ్రీనివాస్, కందగట్ల నాగరాజు, తొటం నిశాంత్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్ , ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోతు రాజేందర్,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్, గట్ల సాయి, రాకేష్, అశోక్ సామల ప్రవీణ్ కుమార్,పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ – ఎమ్మెల్యే.

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తీకి చెందిన వై.రమేష్, సూరారం కాలని ఎన్టీఆర్ నగర్ కు చెందిన డి.సునంద ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. కాగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపి వివేకానంద్ వారి కుటుంబానికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద దరఖాస్తు చేయించి రూ.1.75 లక్షలు మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, 126 డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, 130 డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, వార్డు సభ్యురాలు ఇంద్రా రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జి ఆర్ వివేక వాణి పాఠశాల లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

సూర్యాపేట పట్టణంలో సందడి చేసిన సిఎం ప్రణయ్

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి8) సూర్యాపేట:

జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్ లోని జి ఆర్ వివేకవాణి విద్యా మందిర్ హై స్కూల్ లో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గుడిమల్ల సంతోష్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.రానున్న పదో తరగతి పరీక్షలలో విద్యార్థులు, విద్యార్థినులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ప్రిన్సిపాల్ గుడిమల్ల స్వప్న మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో సర్వతో ముఖాభివృద్ధిని సాధించాలని అన్నారు. స్వపరిపాలన కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ గా వైష్ణవి, ప్రిన్సిపాల్ గా సమీరా, చైర్మన్ గా ఇందు, ఎంఈఓ గా గౌతమి, డీఈవోగా సాన్విక, జాయింట్ కలెక్టర్ గా కీర్తి, శాసనసభ్యులుగా, చందు, మల్లీశ్వరి, జిల్లా కలెక్టర్ గా మెహరూన్, విద్యాశాఖ మంత్రిగా రిషిత, ముఖ్యమంత్రిగా ప్రణయ్, ఒక్కరోజు తమ పాత్రలను సమర్థవంతంగా నిర్వహించి ఎంతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా స్వపరిపాలన దినోత్సవం లో వివిధ పాత్రలు నిర్వహించిన విద్యార్థులు, విద్యార్థినులను పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.





# చేయి చేయి కలుపుదాం సాగునీరు సాధించు కుందాం



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా.చౌటుప్పల్ మండలం.అల్లాపురం గ్రామంలో శ్రీశ్రీ అంథోల్ మైసమ్మ జలసాధన సమితి ఆధ్వర్యంలో అల్లాపురంగ్రామంలో మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కరపత్రాలు పంచడం జరిగినది అక్కడ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.రైతులు ప్రతీ ఒక్కరూ మనకు సాగు నీళ్ళు తెచ్చుకోవాలి.అని వేసిన పంటలు నీళ్ళు లేక ఎండిపోతున్నాయి అన్నారు.ఇక్కడ ఎక్కువగ రైతులు సాగు చేసుకోవలన్న నీళ్ల లేక పొలం ఎండబెట్టుకుటున్నారు గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా ఒక్క తాటిపైకి వచ్చారు. గ్రామం లో గ్రామ కమిటీ వేసుకొని తదుపరి జరగబోయే కార్యక్రమానికి సిద్ధంగా ఉంటాము అని అన్నారు.ప్రభుత్వాన్ని శాంతియుతంగా ఒప్పించి సాగు నీళ్ళని సాధించాలి అన్నారు ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోన శ్రీనివాస్ రెడ్డి అర్ధ రామచంద్ర రెడ్డి. అర్థ జనార్దన్ రెడ్డి గుడ్డు జంగయ్య. చుక్కల పద్మా రెడ్డి భూతం ముత్యాలు. నాగరాజు. ముత్యాల ప్రతాపరెడ్డి ఫకీర్ గోవర్ధన్ రెడ్డి అర్థా అజిరెడ్డి ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి సభ్యులు మాజీ సర్పంచ్ గోపి సుధాకర్ మహిళలు సంగం మహిళలు మరియు గ్రామ రైతులు, ప్రతినిదులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 08 ఫిబ్రవరి 2025 .



గిర్నిబావి లో గల కనిష్క ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహమహోత్సవ వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని హనుమాన్ నగర్(18) వార్డులో ఉన్నటువంటి అన్న మెమోరియల్ స్కూల్ లోఅవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా అవార్డులను అర్హులకి అందజేయడం జరిగింది.ఈ ప్రధానోపాధ్యాయులు చిన్నప రెడ్డి,ఎంఈవో గురువా రావు, మాజీ వార్డ్ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, పంతంగి మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, టీచర్స్ సునీత, రాణి, మరియు యేసు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు

ముత్తోజిపేట గ్రామానికి చెందిన దుప్పటి ఆనంద్ గారి కూతురు సాయిప్రసన్న-భారత్ కళ్యాణ్ ల వివాహ వేడుకలు గిర్నీ బావి %+=దీ% గార్డెన్ లో జరగగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారము స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని ఎల్లంబాయ స్థానిక ఎన్నికల ఇన్చార్జిలు సుర్వి నరసింహా గౌడ్ మరియు చెరుకు లింగస్వామి గౌడ్ పిలుపునిచ్చారు. ఈరోజు ఎల్లంబాయ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, సుర్వి నరసింహా గౌడ్, చెరుకు లింగస్వామి గౌడ్, పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకెళ్లాలి అన్నారు పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే కార్యకర్తల పని చేశారో రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచి అభ్యర్థులు గెలుపు కోసం అదే విధంగా పని చేయాలని అన్నారు., ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివశివ అనగానే శాంతి కలుగుతుంది, శంభో స్మరణతో బాధలు తొలగుతాయి

-ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్.




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రాజీవ్ గాంధీ నగర్ నల్లగుట్ట పైన వెలచివున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం 24వ ద్వాదశ జ్యోతిర్లింగాల శివ పూజ మహోత్సవం పోస్టర్‌ను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ ఏడు లాగానే ఈ ఏడాది కూడా శివ పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ప్రతి సంవత్సరం వేలాదిమంది భక్తులు ఈ ఈ మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దుదిమెట్ల సోమేష్ యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజీవరెడ్డి,పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు విజయరామరెడ్డి, రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, పోలె శ్రీకాంత్,నాయకులు ముకుందం,పిట్ల మల్లేష్,ఇమ్రాన్ బేగ్, నారాయణ, బద్రి,నాగభూషణం,అసిఫ్,జునైద్ మరియు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ నాయకులు-సభ్యులు, శివ స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.

ప్రజాగొంతుక న్యూస్ ఫిబ్రవరి 08,కొండమల్లేపల్లి.





కొండమల్లెపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ - శ్రీధర్ రెడ్డి గార్ల కుమార్తె సంజన రెడ్డి - రాం నితిన్ రెడ్డి గార్ల వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు హైద్రాబాద్ లోని శంషాబాద్ .%ఖూజజ% కన్వెన్షన్ హాల్ లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,ప్రజా ప్రతినిధులు,నియోజక వర్గ ముఖ్య నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి గెలుపు చరిత్రత్మకం.

హర్షం వ్యక్తం చేసిన శివంపేట మండల బిజెపినాయకులు.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 8:

మెదక్ జిల్లా. శివంపేట మండల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ కొండల్ రావు, మండల అధ్యక్షులు పెద్దపులి రవి, నాయకులు అశోక్ సాదుల, నారాయణ గారి వినోద్, కుమ్మరి భాస్కర్, ఎరుకలి బిక్షపతి ఢిల్లీ పీఠాన్ని భారతీయ జనతా పార్టీ 27 సంవత్సరాల తర్వాత కైవాసం చేసుకోవడం శుభ పరిణామంగా భావిస్తున్నామని అన్నారు. రాబోవు రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. యావత్ భారతదేశం మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలను, ఢిల్లీ ప్రజలు తిరస్కరించారు. నరేంద్రుడి కృషితో ఢిల్లీ సీఎం పీఠాని కైవసం చేసుకున్నామన్నారు.



# ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 8:

మెదక్ జిల్లా.శివంపేట్ మండల్ లచ్చిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ శివయ్య గూడెం తండా లో కోల తీర్య కుమార్తె శాంతమ్మ అనారోగ్యం బాగా లేక మృతి చెందడం జరిగింది ఆ కుటుంబాన్ని కీ ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఆలేటి శ్రీనివాస్ రెడ్డి కోలా బిక్షపతి, రాజు, బద్దు, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ కు ఘనసత్కారం




ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్

ఆత్మ కమిటీ చైర్మన్ మరియు కలకోట సొసైటీ (%ూూజూ% ) చైర్మన్.. శ్రీ కర్నాటి రామకోటేశ్వరరావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన పాత్రికేయులు వి వి బి 9న్యూస్ తోటపల్లి తిరుపతిరావు. ప్రజా గొంతుక న్యూస్ మధిర ఆర్సి రిపోర్టర్ ఇరుగు పుల్లారావు మరియు బోనకల్ మండల ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ మంద అశోక్. ఈ కార్యక్రమంలో రాయన్నపేట మాజీ సర్పంచ్ కొంగర పూర్ణచంద్రరావు పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ చావా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ గర్ల్స్ , ఖోఖో బాయ్స్ ఆటలను ప్రారంభించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్ మీట్స్ లో భాగంగా మూడవ రోజున ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి పాల్గొని కబడ్డీ గర్ల్స్,ఖోఖో బాయ్స్ క్రీడలను ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో దాదాపుగా 70 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కబడ్డీ,ఖోఖో,లతో పాటు 200 మీటర్స్ రన్నింగ్ మరియు 400 మీటర్స్ రిలే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కే శ్రీనివాస చారీ, ప్రధాన కార్యదర్శులు జి తిరుపతి రెడ్డి, కే.నర్సిరెడ్డి, కోశాధికారి కే శ్రీకాంత్, గండిమైసమ్మ అధ్యక్షులు బి ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అంబ దాస్, కోశాధికారి సంజయ్, బాచుపల్లి మండల ఆదినారాయణ, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వనజ అశోక్, జిల్లా కోశాధికారి పరశురామ్ గౌడ్, మండల వైస్ ప్రెసిడెంట్లు ఛాయాదేవి, పవన్ కుమార్, మేరీ రేణుక, కే శ్రీనివాస్, పర్వీన్ సుల్తానా, సారిక, మండల జాయింట్ సెక్రటరీలు సుబ్బా రెడ్డి, రవి రాజా, బల్వంత్, అరుంధతి, శకుంతల, సాయి కుమార్, రాష్ట్ర బాధ్యులు ఈశ్వర్, రెడ్డి,బాలరాజు, జియస్ రాజు జిల్లా బాధ్యులు షబానా అఫ్రోజ్ వివిధ పాఠశాలల కరెస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# శిల్పి కళాకారుడు సోమయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

కాశిబుగ్గ కు చెందిన శిల్పి కళాకారుడు మార్త సోమయ్య కు ఇటీవల కాలికి శస్త్ర చికిత్స జరుగగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ కార్యక్రమం లో చిలువేరు పవన్ 20వ డివిజన్ అధ్యక్షుడు ఇక్బాల్,కుసుమ సారాంగపణి,ముల్క సురేష్,లడ్డు,సురేష్,కిషోర్,రవి కుమార్,యోగి తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి ఉగాది పురస్కారం అందుకున్న చిట్యాల వేణు మృతి భాదాకరం

ప్రజా గొంతుక గజ్వేల్



రామనామమే ప్రాణమని గత 25 సంవత్సరాలనుండి కోటికీ పైగా రామనామాలు లిఖించి సందర్భంగా గత సారి ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి చేతుల మీదుగా శ్రీరామకోటి భక్త సమాజం నుండి ఉగాది పురస్కారం అందుకున్నాడు. తిర్మాలాపూర్ గ్రామానికి చెందిన చిట్యాల వేణు శనివారం నాడు రోడ్డు ప్రమాదంలో అతను, అతని కుమారుడు మరణించడం శ్రీరామకోటి భక్త సమాజానికి తీరనిలోటు అని సంస్థ వ్యవస్థాపక,అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేణు గొప్ప రామభక్తుడు అని రామకోటి సంస్థ నుండి 5 సార్లు ఉగాది పురస్కారానికి ఎంపికయ్యాడని అయన సేవలు రామకోటి సంస్థ ఎన్నటికీ మర్చిపోదు అన్నాడు. గత 25 సంవత్సరాలనుండి నిర్వీరామంగా 1కోటి 20లక్షల రామ నామాలు లిఖించిన గొప్ప భక్తుడన్నాడు.

# బిజెపి 27 సంవత్సరాల తరువాత ఢిల్లీ పీఠం కైవసం

ప్రజా గొంతుక ఫిబ్రవరి 8 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు
దేవరకొండ జిల్లా నల్గొండ

ఈరోజు భారతీయ జనతా పార్టీ దేవరకొండ బిజెపి మున్సిపాలిటీ శాఖ అధ్యక్షులు శ్రీ వస్కులసుధాకర్ ఆధ్వర్యంలో 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ పీఠం బిజెపి కైవసం చేసుకోవడంపై ఊరేగింపు మరియు బాణాసంచా కాల్చి సీట్లు పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, బిజెపి సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, నక్క వెంకటేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహ, ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల వెంకటేష్ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ గుండాల అంజయ్య, జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్ ఇడం రవికుమార్, అప్పం అజయ్, రెడ్డి శంకర్ చందేశ్వర్ పోలగొని గణేష్, అర్థం రమేష్,కాసుల శంకరయ్య, వలసాని వెంకన్న, జిల్లా మల్లేష్, గార్లపాటి గోపి, చిలక రాజు బిక్కు, పగిళ్ల రాము, సైదులు, కామోజీ పని, తిరుపతి గౌడ్, ఎర్ర బిక్షపతి, బెల్లి మహేష్ అవ్వారి శేఖర్, వనం శ్రీను నాగరాజు, తదితరులు పాల్గొన్నారు



# నేటి నుండి శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజా గొంతుకల న్యూస్/ చౌటుప్పల్






చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో అత్యంత వైభవంగా శ్రీ భూనీళ సమేత శ్రీ రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవము బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుపబడునని దేవాలయ కమిటీ మరియు ఉత్సవ కమిటీ వారు తెలియజేశారు. బ్రహ్మోత్సవంలో భాగంగా తేదీ 9.2.2025 ఆదివారం రోజున ఉదయం ఏడు గంటలకు విశ్వక్సేన ఆరాధన వాసుదేవ పుణ్య వచనం అంకురార్పణం ధ్వజారోహణం గరుడ ముద్దా యాగశాల ప్రవేశం నవ కళాశాలతో శ్రీ రంగనాథ స్వామి ఆరాధన మరియు అగ్ని ప్రతిష్ట అనంతరం హారతి మంత్రపుష్పం తీర్థ గోష్టి సాయంత్రం ఐదు గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం సుదర్శన హోమం మరియు అశ్వవాహన పల్లకి సేవ రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం జరుపబడును. తీర్థ గోష్టి తేదీ 10.2.2025 సోమవారం రోజున ఉదయం 6 గంటలకు ప్రబోధిక ఆరాధన హోమం హనుమంత సేవ హారతి తీర్థ గోష్టి సాయంత్రం ఐదు గంటలకు నిత్య ఆరాధన హోమం గరుడసేవ తేది 11.2. 2025 మంగళవారం రోజున ఉదయం 6 గంటలకు ప్రబోధ ఆరాధన హోమం చిన్న శేష వాహనము హారతి తీర్థ గోష్టి మధ్యాహ్నం 12 గంటలకు సత్యనారాయణ వ్రతం సాయంత్రం 6 గంటలకు అన్న ప్రసాద కార్యక్రమం అదేవిధంగా నిత్యారాధన పెద్ద శేష వాహనము హారతి తీర్థ గోష్టి రాత్రి 8 గంటలకు పున్న సేవ తదుపరి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడునని తెలియజేశారు అదేవిధంగా తేదీ 12.2.2025 బుధవారం రోజున తెల్లవారుజామున నాలుగు గంటలకు నిత్యారాధన హోమం ఉదయం 5 గంటలకు స్వామివారి రథోత్సవం అనంతరం పుష్పయాగము మహా పూర్ణాహుతి చక్రస్నానము శాత్తుమరై తీర్థ గోష్టి యొక్క కార్యక్రమాలు నిర్వహించబడునని దేవాలయ కమిటీ వారు తెలియజేశారు.అదేవిధంగా ఈ యొక్క స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు సహకరిస్తున్నటువంటి దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు.

# మహేశ్వరం మండల్ బిజెపి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న శ్రీరాములు అందెల

ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ మరియు రాహుల్ గాంధీ దొంగ హామీలను నమ్మలేదు – శ్రీరాములు అందెల పెద్దపులి నాగారం గ్రామంలో బిజెపిపార్టీ విజయోత్సవ సంబరాలు ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):






రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ బిజెపి అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలో.... పెద్దపులినాగారంలో.... నిర్వహించినటువంటి మండల బిజెపి విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పాల్గొనడం జరిగింది. అనంతరం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలిచిన సందర్భంగా పెద్దపులినాగారం చౌరస్తాలో నిర్వహించిన బిజెపి విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 27 సంవత్సరాల తర్వాత ఘన విజయం సాధించిందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కనీస డిపాజిట్ కూడా రాలేదని, ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ మరియు రాహుల్ గాంధీ దొంగ హామీలను నమ్మకుండా అవినీతిపరులను ఓడించారని తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో భాగస్వాములైన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నాడు తెలంగాణ ప్రజలు బొంద పెడితే నేడు అదే కేసులో నిందితులుగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని ఢిల్లీ ప్రజలు బొంద పెట్టారని అన్నారు. ప్రజలు చాలా చైతన్యవంతులని అవినీతిపరులను ఓడించి నిజాయితీగల భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇస్తున్నారని, నరేంద్ర మోడీ చేసే పనులే చెప్తారని చెప్పిన పనులను పూర్తి చేస్తారని గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణలో కూడా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించే విధంగా రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలను సిద్ధం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ మండల ఎంపీపీ కుండే వెంకటేష్, మాజీ మండల అధ్యక్షులు మాధవచారి, మాజీ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, జిల్లా నాయకులు యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ లు శంకర్, కాసుల సురేష్, శైలజ శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు కుండే కుమార్, శ్రీనివాస్ యాదవ్, రఘువీర్, శ్రీశైలం, ప్రభాకర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశ్రీ రాజరాజేశ్వరి ఆలయం దగ్గర వేస్తున్న సిసి రోడ్లను పరిశీలించిన కేఎల్ఆర్

ప్రతీ పల్లెకు రోడ్డు, బస్సుల సౌకర్యం కల్పిస్తాం: కేఎల్ఆర్ మహేశ్వరం పట్టణంలో సీసీ రోడ్డు పరిశీలన
ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పట్టణంలో శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో వేస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతీ పల్లెకు రోడ్డు, బస్సు, విద్యుత్, మంచినీరు సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.గత ప్రభుత్వాలు గ్రామాలకు సరైన నిధులు విడుదల చేయకపోవటం వల్ల రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు బాగా లేదన్నారు లక్ష్మారెడ్డి.గ్రామీణ వ్యవస్థకు వచ్చే నిధులను సైతం రాక మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు అప్పుల పాలు అయ్యారని బీఆర్ఎస్ ప్రభుత్వంపై కిచ్చెన్న మండిపడ్డారు.రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ ను హెచ్చరించారు కేఎల్ఆర్. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కాంగ్రెస్ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

# హైడ్రా అధికారులకు కేఎల్ఆర్ అభినందనలు

–తుక్కుగూడ సూరారం చెరువులో ఆక్రమణలు తొలగింపు. చెరువు కబ్జాపై హైడ్రా, ఇరిగేషన్, పోలీసులకు గతంలో కిచ్చెన్న ఫిర్యాదు. ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ సమీపంలో సూరారం చెరువును కబ్జా చేసిన వారిపై హైడ్రా కొరడా ఝుళిపించటంపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతూ... గతంలో తానే స్వయంగా పోలీస్, ఇరిగేషన్, హైడ్రాకు కంప్లైట్ ఇచ్చినట్లు కేఎల్ఆర్ తెలిపారు. ( ఎఫ్ఐఆర్ నెంబర్ : 326/2024, సెక్షన్: 447/427 అండ్ 3 పిడిపిపిఏ)సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని కిచ్చెన్న ఖండించారు. చెరువులు, కుంటలు కబ్జా చేసి గోడలు కట్టిన అక్రమ నిర్మాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని, హైడ్రా అధికారులను లక్ష్మారెడ్డి గతంలో కోరిన విషయాన్ని గుర్తు చేశారు.గత ప్రభుత్వంలో ఫిర్యాదు చేసినా... పట్టించుకోలేదని బీఆర్ఎస్ పై మండిపడ్డారు కేఎల్ఆర్. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హైడ్రా ఏర్పాటు చేశాక... చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయాలంటే ఆక్రమణదారులు బయపడుతున్నారని కిచ్చెన్నగారు చెప్పారు.భూకబ్జాదారులపై క్రిమినల్ కేసులు, పీడీయాక్ట్ పెట్టాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతానని లక్ష్మారెడ్డి చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఎక్కడైనా... ఆక్రమణలు జరిగితే వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కేఎల్ఆర్ కోరారు.

# మోడీ పై నమ్మకంతోనే ఢిల్లీలో బిజెపి గెలుపు 12 ఏళ్ల ఆప్ చరిత్రను పడగొట్టిన బిజెపి గెలుపు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



భారతదేశ రాజధాని ఢిల్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ మోడీపై ఉన్న నమ్మకంతోనే అఖండ విజయం సాధించిందని రాయికల్ మండల బిజెపి నాయకులు అన్నారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద స్వీట్లను పంచి వేడుకలు నిర్వహించారు అనంతరం పాత బస్టాండ్ వద్ద బాణాసంచా పేల్చి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాయికల్ మండల ప్రధాన కార్యదర్శి తాజా మాజీ ఎంపిటిసి ఆకుల మహేష్, రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోడుగం శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మచ్చ నారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుమ మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు తోగిటి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు కునారపు భూమేష్, కడార్ల శ్రీనివాస్, దళిత మోర్చా అధ్యక్షుడు బన్న సంజీవ్, కార్యదర్శి సామల సతీష్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి బండారి సాయిరాజ్ , కురుమ ప్రేమ్ రెడ్డి,బూత్ అధ్యక్షులు నరేందర్ , కంటే భూమేష్, దాసరి రాజు రవి కిరణ్, నాగరాజు, ఐటీ సెల్ కన్వీనర్ కిషోర్, చందా రమేష్, అల్లే నరసయ్య, తోకల శంకర్ కల్లెడ హరీష్, రాస మల్ల రాజు, ఆర్మూరు నరేందర్ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ వెంకటాద్రి,గంట సుధాకర్,సుమన్ తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీలో బిజెపి గెలుపు చారిత్రాత్మకం


అవినీతి పాలనను తిరస్కరించిన ఢిల్లీ ప్రజలు దేశంలో ఆదరణ కోల్పోతున్న కాంగ్రెస్ పార్టీ
రాజకీయాలలో మార్పు తెస్తానని అవినీతిలో కూడుకుపోయిన కేజ్రీవల్
ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



భారతదేశ రాజధాని ఢిల్లీలో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించడంతో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేలుస్తూ సంబరాలు నిర్వహించారు. ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు చీపురుకట్టుతో ఊడ్చిపడేసారని హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధికి దేశ ప్రజలు పట్టం కడుతున్నారన్నారు. రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలోనూ బిజెపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ప్రజలు తిప్పి కొట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ గణ విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి, ఏనుగు రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, గడ్డం లక్ష్మారెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, నిమ్మల శ్రీకాంత్ గౌడ్, గౌర శ్రీనివాస్, గూడపు ఇంద్రసేన, చిత్రం శ్రీనివాస్, శివరాం రెడ్డి, రాంబాబు, జగదీశ్వర్ రాజు, కుంటి భాస్కర్, అంకం గారి శ్రీనివాస్ గౌడ్, లాలా సందీప్, నివేదిత, మహేందర్, బాలమణి, పద్మ, అర్చన, మీనాక్షి, సైదులు, లక్ష్మణ్, అరవింద్, ప్రవీణ్ గౌడ్, శ్రీశైలం యాదవ్, సతీష్ నంద, రవితేజ, మధు తేజ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ స్మాల్ అండ్ మీడియం పత్రికల జర్నలిస్ట్ ల సమావేశం

–అధ్యక్షత వహించిన డాక్టర్.ఎల్లంపల్లి నర్సింలు ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్





కుత్బుల్లాపూర్ నియోజకవర్గ చిన్న,మధ్య తరగతి పత్రికల విలేకరుల సమావేశం సూరారంలోని వీఐపీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు.పలు సమస్యలపై చర్చించిన జర్నలిస్టులు చిన్న,మధ్య తరగతి పత్రికల విలేకరుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.అనంతరం జర్నలిస్టు మిత్రులు హడక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ ప్రతినిధులుగా మాదగారి సుగ్రీవుడు, డప్పు రామస్వామి, గుడుగుల నర్సింగ్ రావు, డా.ఎల్లంపల్లి నర్సింలు, జుట్టు సాయి,పరంకుశం కృష్ణ , పి.గణేష్, గోపాల్ రెడ్డి, బాన్సాడ వెంకటేష్, వాసాల బాలరాజ్, ఆకుల రమేష్, రాజమణి, మంజుల రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వారిని తోటి జర్నలిస్టులు షాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ.... చిన్న, మధ్య తరగతి పత్రికల జర్నలిస్టుల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు.వీరికి స్థానిక కేబుల్ టీవీ అసోసియేషన్ జర్నలిస్టులు మద్దతు తెలిపారు.

# నిరు పేదలను పథకాల పేరుతో బలి తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం


బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ సీనియర్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ అజారుద్దీన్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలను పథకాల పేరుతో బలి తీసుకుంటుందని బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ మైనార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అజారుద్దీన్ ఆరోపించారు.నిరుపేదల్ని పథకాల పేరుతో బలి తీసుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చోద్యం చూస్తున్నాడని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి అన్నదాన కార్యక్రమానికి నాలుగు లక్షల విరాళం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్ :హాలియా: ఫిబ్రవరి:08



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా 22 వ తారీకు మరియు 23 వ తారీకు మహా అన్నదాన కార్యక్రమానికి సుమారు నాలుగు లక్షల రూపాయలు ప్రకటించిన బండి లక్ష్మీనారాయణ దంపతులకు మా రామాలయం కమిటీ నుంచి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము



# లక్ష్మీనారాయణ గోవిందా గోవిందా

ప్రజా గొంతుక న్యూస్ / చైర్మన్

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో శ్రీశ్రీ ఆదిమహావిష్ణు దేవస్థానం నందు తేది 08-02-2025 శనివారం రోజున ఏకాదశి సందర్భంగా స్వామివారి కి అభిషేకము మరియు సుదర్శన నారసింహ హోమము జరుపబడినాయి.ఈ యొక్క కార్యక్రమం లో దేవాలయ కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి సహకరించిన దాతలు,భక్తులు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో దేవాలయ చైర్మన్ వరకాంత%శీ% జంగారెడ్డి, పురోహితులు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల లో బయో మైనింగ్

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల





కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కు సంబంధించిన డంపింగ్ యార్డులో జరుగుతున్న "బయో మైనింగ్" ప్రక్రియ విధానాన్ని పరిశీలించడానికి వరంగల్ రీజియన్ కి సంబంధించిన రీజినల్ డైరెక్టర్ కమ్ అప్పిలేట్ కమిషనర్ షాహిద్ మసూద్ మరియు వరంగల్ రీజియన్ కి సంబంధించిన ఎస్.ఈ శ్రీనివాస రావు కోరుట్ల పట్టణానికి వచ్చి, బయోమైనింగ్ జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి దానికి సంబంధించిన సలహాలు సూచనలు అందించారని,అంతేకాకుండా "బయో మైనింగ్" ప్రక్రియ విధానాన్ని సమర్థవంతంగా పూర్తి చేసి కోరుట్ల పట్టణాన్ని డంపింగ్ యార్డ్ రహిత పట్టణంగా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుట్ల మున్సిపల్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఎమ్.ఏ షాహిద్ మసూద్ , వరంగల్ రీజియన్ ఎస్.ఈ శ్రీనివాస రావుతో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, మున్సిపల్ ఏ.ఈ లక్ష్మీ,ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జీ.మహేష్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కెమిస్ట్,డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అశోక్

ప్రజాగొంతుకన్యూస్/లింగాలఘణపురం



లింగాలఘణపురం మండలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చిటుకుల అశోక్ ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..కార్యదర్శిగా కొత్తకొండ ప్రణయ్ చరణ్ ని కోశాధికారిగా బాల నరసయ్య ని ,గౌరవ అధ్యక్షులుగా మంగ చంద్రయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీకి జిల్లా కెమిస్ట్రీ %డ% డ్రాగెస్ట్ అధ్యక్షులు మెరుగు దేవరాజు,కార్యదర్శి యాంసని కృష్ణ, కోశాధికారి దోర్నాల వెంకన్న నియామక పత్రాలు అందజేశారు.

# ఉపాధ్యాయ వృత్తికి జీవం పోశారు.

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం ప్రజా పరిషత్ కోయలగూడెం లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఈ ఒక్కరోజు వారి వారి ఉపాధ్యాయ వృత్తికి జీవం పోశారు. ఆకస్మిక తనిఖీగా సీఎం పాత్రలో ఎన్ కార్తికేయ ఎమ్మెల్యే కె పవన్ కళ్యాణ్ కలెక్టర్ నిహారిక ఎండిఓ బి హర్షవర్ధన్ ఎంఆర్ఓ ఏ విధాత్రి చైర్మన్ వి హిమబిందు ముఖ్యమంత్రి కి స్వాగతం పలుకుతూ గ్రామంలోని పాఠశాల లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి సుజాత కే నరేష్ యు నిర్మల కే రజిని జి వనిత మెర్సి ఏఏపిసి చైర్మన్ పి మాలతి ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# అభ్యర్థుల గెలుపు కోసం ముఖ్యనాయకులకుదిశానిర్దేశం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీలో శనివారం నాడు ముఖ్య నాయకుల సమావేశం మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కొరకు మున్సిపల్ లోని ప్రతి బూతులలో సమావేశం ఏర్పాటు చేసి అభ్యర్థుల గెలుపు కోసం ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు.అదేవిధంగా స్థానిక వార్డులలో సమస్యల గురించి ముఖ్య నాయకులను అడిగి తెలుసుకున్నారు .మరియు ప్రతి బూతులలో ఇలాంటి ఒక సన్నాక సమావేశం ఏర్పాటు చేయవలసినదిగా ముఖ్య నాయకులను కోరారు ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ నాయకులకు పార్టీ ఎలా ముందుకు పోవాలనే దానిమీద అవగాహన కల్పించి పార్టీని మరింత బలోపేతం చేసి చౌటుప్పల మున్సిపల్ లో పార్టీ జెండా ఎగిరే విధంగా కృషి చేయాలని నాయకులను కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త అందర్నీ కలుపుకొని పోయి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ ను జనం నమ్మే పరిస్థితిలో లేరు కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు అదేవిధంగా ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో చౌటుప్పల్ పట్టణములో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి ముత్యాల భూపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు ఆలే నాగరాజు ఆలే చిరంజీవి భత్తుల జంగయ్య గౌడ్ పాలకూర జంగయ్య గౌడ్ దాసోజు భిక్షమాచారి లింగోజిగూడెం మాజీ సర్పంచ్ దీపిక మాజీ ఉపసర్పంచ్ పిల్ల బుచ్చయ్య చినుకుని మల్లేశం యాదవ్ నల్ల అంజయ్య కట్ట కృష్ణ కడారి ఐలయ్య యాదవ్ గోశిక పురుషోత్తం బడుగు కృష్ణ కడవేరు పాండు వనం ధనంజయ చేకూరి ప్రభాకర్, చికూరి వెంకటేశం పెద్దగోని జంగయ్య అమృతం దశరథ ఊదరి రంగయ్య నల్ల శివప్రసాద్ కొండాపురం దుర్గయ్య తరుణ్ శ్రీనివాస్ రెడ్డి మల్లిగా రవి బాతరాజు ప్రవీణ్ ఇటుకల దామోదర్ రెడ్డి బత్తుల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ లోని సామల పాపిరెడ్డి గార్డెన్స్ లో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు శ్రీ సామల రంగారెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు శ్రీరాములుని ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామిని కొలవడం ద్వారా ఆపదలు తొలగడంతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంత సంపత్ రెడ్డి, గుండె గణేష్ బాబు, క్యారగారి అరవింద్, పన్నాల స్వీకృత్ రెడ్డి, గడ్డం మధుతేజ తదితరులు పాల్గొన్నారు.



# గ్యారెంటీ లేని ఆరు గ్యారెంటీలు

ప్రజా పాలనంటూ ప్రజలను పూర్తిగా మోసం చేసిన రేవంత్ రెడ్డి -అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వానికి తొందర్లో ప్రజలే బుద్ధి చెబుతారు
41వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా తుపాకి రాముడి మాటలతో గారడి చేస్తూ ప్రజలను పూర్తిగా మోసం చేస్తుంది.అబద్దాల ఆరు గారంటీలు అటుకెక్కి కూర్చున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నేటి వరకు అమలు చేయలేదు. రేపు రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కచ్చితంగా వాత పెడతారని బిఆర్ఎస్ పార్టీ తుమ్మరపల్లి రమేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రజల ఆదరణ పూర్తిగా కోల్పోయింది.కాంగ్రెస్,బిజెపి రెండు పార్టీలను గ్రామాల్లో ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని మండిపడ్డారు.ఎన్నికలు వస్తేనే గ్రామాల ప్రజలు గుర్తుకొస్తున్నారా మీకు అని ప్రభుత్వాన్ని,ప్రశ్నించారు.ఈసారి జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలల్లో కాంగ్రెస్,బిజెపి నేతలకు తప్పకుండా మూల్యం చెల్లిస్తారు,సమాజమంతా కూడా బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాల పట్ల అవగాహనతో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టే రోజు జరగబోయే స్థానిక ఎన్నికల్లో జరుగుతుంది.కాంగ్రెస్,బిజెపి స్థానిక నేతలకు తెలియజేశారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అంతా ఏకమై స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పది రోజుల క్రితం జరిగిన గ్రామ సభల్లో ప్రభుత్వ అధికారులు చెప్పినటువంటి మాటలు పచ్చి బూటకం ప్రభుత్వ అధికారులు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారు.అధికారులు ప్రజలకు జీతగాళ్ళు ప్రజలు మీకు ఓనర్లు అనే విషయాన్ని అధికారులకు గుర్తు చేశారు.కేవలం స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ స్థానిక పంచాయితీ లల్లో గెలవడం కోసం మాత్రమే ఇండ్లు,రేషన్ కార్డులు ఇస్తున్నాం అని అంటున్నారు.ఇంకా రాని వారు ఉంటే దరఖాస్తులు పెట్టుకోవచ్చు ఇది నిరంతర ప్రక్రియ అని అసత్యపు ప్రచారం చేస్తూ ప్రజలను ఇంకా మోసగించే ప్రయత్నాలు చేశారు.కానీ ప్రజలు ఎవరు మీ మాయ మాటలను నమ్మరు.తొందర్లో మీకు బుద్ధి చెబుతాం అంటూ స్థానిక అధికారులపై నాయకుల పై బిఆర్ఎస్ నేత 41వ డివిజన్ ఇన్చార్జి తుమ్మరపల్లి రమేష్ మండిపడ్డారు. అసలైన లబ్ధిదారులు కాకుండా పథకాలు ఉన్నవారికి ఇస్తే అసలైన లబ్ధిదారులకి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందని అన్నారు.ప్రభుత్వాన్ని నిలదీటంలో,ప్రజల పక్షాన పోరాడటం బిఆర్ఎస్ పార్టీ కి కొత్త కాదు నిరంతరం ప్రజలకు అందుబాటులో బిఆర్ఎస్ నాయకులు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# ఢిల్లీలోకమలం పార్టీ జోరు గణపురం మహేందర్ ముదిరాజ్

కనుమరుగైన హస్తం గుర్తు అవినీతితో ఊడ్చుకుపోయిన చీపురు పార్టీ దేశం అంతా ఒకటే నినాదం - ఒకటే విధానం నరేంద్రమోదీ పాలన వైపే ప్రజలు మా లక్ష్యం ? వికసిత్ భారత్ 2047 బిజెపి పార్టీ బీజేవైఎం మహేశ్వరం మండల ఉపాధ్యక్షులు గణపురం మహేందర్ ముదిరాజ్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్):



ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 50 స్థానాలకు దగ్గరగా గెలుపు దిశగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధం అవుతున్నట్టు ఇప్పుడు ఉన్న ఫలితాలు తెలియజేస్తున్నాయి. దేశంలోనే ఢిల్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భారతీయ జనతా పార్టీ అక్కడ పాగా వేయడంతో దేశంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేయడమే కాకుండా, దేశ ప్రజలందరి గుండెల్లోనూ నరేంద్ర మోడీ ఉన్నారని మరోసారి ఎన్నికల సందర్భంగా ఫలితాల రూపంలో మనందరికీ తెలుస్తోంది. అదేవిధంగా రానున్న అన్ని ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయాన్ని సాధిస్తుందటంలో ఎటువంటి సందేహం లేదు. భారతదేశ ప్రజలు వికసిత్ భారత్ లక్ష్యంగా నరేంద్ర మోడీ ని బలపరుస్తూ నరేంద్ర మోడీ వెంటే తామంతా నడుస్తామని గట్టి విశ్వాసాన్ని ఓటు ద్వారా తెలియజేస్తున్నందుకు ఢిల్లీ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి నాయకులకు కార్యకర్తలకు గణపురం మహేందర్ ముదిరాజ్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

# ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా 45 వ మహాసభలను జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రల ఆవిష్కరణ కోరే రమేష్-ఎస్ ఎఫ్ ఐ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:08



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమానూరు 17,18 ఫిబ్రవరి 2025 తేదీల్లో నల్గొండలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా 45వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి కోరే రమేష్ అన్నారు శనివారం రోజున మహాసభల కరపత్రాలను నిడమనూరు మండల కేంద్రంలో మోడల్ స్కూల్ లో విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అయోమయంగా ఉంది అన్నారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులు అనేకమైన విద్య రంగా సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం నర అవుతున్న కూడా ఇప్పటివరకు రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని కేటాయించలేదన్నారు. విద్యరంగ సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు అధికార యంత్రం కూడా విద్య రంగ సమస్యలను పరిస్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ రాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఈ మాహసభలో మేధావులతో విద్యార్థులతో చర్చించి రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై సానుకూలంగా చర్చలు జరిపి భవిష్యత్తు కార్యక్రమాలకు సిద్ధం అవుతమన్నారు ఈ మాసభలకు విద్యార్థులు మేధావులు యువత భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో శివ అంజి వర్షిత్ నాగ శివాని శిరీష నందిని తదితరులు పాల్గొన్నారు.

# గుప్త నిధుల కోసం తవ్వకాలు చేసిన వారిపై కేసు నమోదు చేసిన నర్సంపేట పోలీసులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



విశ్వసనీయ సమచారం ప్రకారం కమ్మపల్లి గ్రామంలోని రాయపురి కట్టయ్య తండ్రి: మల్లయ్య ఇంటి వెనకాల పెరడులో కొంత మంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, ప్రభుత్వానికి తెలియచేయకుండా గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినారని తెలియగా అక్కడికి వెళ్లి పరిశీలించి చూడగా జెసి బి సహాయం 1) రాయపురి కట్టయ్య %=/శీ% కమ్మపల్లి గ్రామం, ప్రస్తుతం శాంతినగర్ నర్సంపేట, 2) వేణు గోపాల్ %=/శీ% వరంగల్, 3) గడ్డం నరేందర్ %=/శీ% కమ్మపల్లి గ్రామం, 4) గొడుగు నగేష్ %=/శీ% మొండ్రాయి గ్రామం, 5) కన్నెబొయిన పెద్ద రాజు %=/శీ% మొండ్రాయి గ్రామం, 6) కసంమల నరేష్ %=/శీ% నాచినపల్లి గ్రామం, 7) తుమ్మ వినోద్ కుమార్ %=/శీ% శివాలయం గుడి కాశిబుగ్గ వరంగల్, 8) నాంపల్లి రామ కృష్ణ %=/శీ% కొత్తూర్ జెండా హన్మకొండ, 9) బిక్షపతి %=/శీ% వరంగల్, 10) శ్యాం మరియు మరికొంత మంది కలిసి తేది: 08.02.2025 రోజున తెల్లవారు జామున 00.10 గంటల నుండి 02.30 గంటల వరకు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, ప్రభుత్వానికి తెలియచేయకుండా రాయపురి కట్టయ్య ఇంటి వెనకాల పెరడు నందు గుప్త నిధుల కోసం %జేజదీ% సహాయంతో తవ్వకాలు చేయగా మండల గిర్దవార్ అయిన మొహమ్మద్ రజాక్ గారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. ఇట్టి తవ్వకాలకు ఉపయోగించిన ఒక జెసిబి మరియు నిందితుల యొక్క ఒక కారు మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేయనైనది .నర్సంపేట్ మండల పరిదిలో అవరైన గుప్త నిధుల కొస%శీ% తవ్వకాలు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్య తిసుకోబడును.

# రోజురోజుకూ పెరుగుతున్న పసిడి

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




బంగారు ధరలు భారతీయ కుటుంబాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే పెరిగిన వెండి ధరలతో జర్మన్ సిల్వర్ వినియోగం వైపుకు మళ్లిన ప్రజలు.ఇక బంగారం విషయంలోనూ కొనలేని పరిస్థితులు వస్తున్నాయి. ఇది చూస్తుంటే భవిష్యత్తులో ఇమిటేషన్ జ్యువెలరీ దిక్కవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే వారాంతంలో షాపింగ్ చేసేవారు నేడు పెరిగిన రిటైల్ ధరలను తప్పక గమనించాల్సి ఉంటుంది.22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.1500 పెరుగుదలను చూసింది. దీంతో దేశంలోని ప్రముఖ నగరాల్లో నేడు పెరిగిన రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.7945, ముంబైలో రూ.7945, ఢిల్లీలో రూ.7960, కలకత్తాలో రూ.7945, బెంగళూరులో రూ.7945, కేరళలో రూ.7945, వడోదరలో రూ.7950, జైపూరులో రూ.7960, లక్నోలో రూ.7960, మంగళూరులో రూ.7945, నాశిక్ లో రూ.7948, బళ్లారిలో రూ.7945, గురుగ్రాములో రూ.7960, నోయిడాలో రూ.7960, అయోధ్యలో రూ.7960గా విక్రయాలు కొనసాగుతున్నాయి.ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.1,600 పెరిగింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో తాజాగా పెరిగిన రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను గమనిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.8667, ముంబైలో రూ.8667, ఢిల్లీలో రూ.8682, కలకత్తాలో రూ.8667, బెంగళూరులో రూ.8667, కేరళలో రూ.8667, వడోదరలో రూ.8672, జైపూరులో రూ.8682, లక్నోలో రూ.8682, మంగళూరులో రూ.8667, నాశిక్ లో రూ.8670, బళ్లారిలో రూ.8667, గురుగ్రాములో రూ.8682, నోయిడాలో రూ.8682, అయోధ్యలో రూ.8682గా ఉన్నాయి. అయితే ఈ ధరలు జీఎస్టీ, తరుగు, మజూరి, వ్యాపారి లాభాలు వంటివి కలపకముందువిగా గుర్తుంచుకోవాలి.ప్రస్తుతం పెరుగుతున్న పసిడి ధరలు దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి.

# బీసీ కులగనణ,ఎస్సీరిజర్వేషన్ల వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి

**-విపక్షాల విమర్శలను త్రిప్పి కొట్టాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు**

**ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):**









శనివారం ఆత్మకూరు మండలం కేంద్రంలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆత్మకూరు మరియు దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డ,టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి పాల్గొని,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ%ఉ%రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.....బీసీల దశాబ్దాల పోరాటం బీసీ కులగణన మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగినది అని అన్నారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది అని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగణన చారిత్రాత్మకం అని అన్నారు.రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహిస్తే.. కేసీఆర్, ఆయన కుటుంబం సహా ఆ పార్టీ నేతలు కొందరు వివరాలు ఇవ్వలేదని మండిపడ్డారు,వీరంతా ఎందుకు సర్వేలో వివరాలు నమోదు చేయలేదో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.దశాబ్దాలుగా బీసీలలో రాజకీయ చైతన్యం ఉన్నా రాజకీయ ప్రాతినిధ్యం అవకాశం లేక చాలా మంది బీసీలు నాయకులుగా ఎదగలేక పోయారు అని,సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బృహత్ సంకల్పంతో కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచింది తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుంది అని,తెలంగాణ ప్రభుత్వం సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల సర్వే పేరుతో కుల గణన కార్యక్రమం పగడ్బందీగ నిర్వహించింది అన్నారు.సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన తర్వాత దేశంలోనే తొలుత ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.తీర్పు వెలువడిన ఆరు నెలల్లోనే తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించింది,కమిషన్ సమర్పించిన నివేదికకు ఆమోదం తెలిపిందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకమని,దామాషా ప్రకారం సమన్యాయం,సామాజిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందే విధంగా ఏబిసిడి వర్గీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,సన్న వడ్లకు 500 రూ బోనస్,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 55 వేల పైగా ఉద్యోగాలు ఇచ్చామని,అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లి,స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ....కుల గణన,ఎస్సీ వర్గీకరణ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశ పెట్టి తీర్మానం చేయటం కాంగ్రెస్ పార్టీ మార్క్ విజయమన్నారు. దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన,ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం,రాహుల్ గాంధీ ఆలోచన మేరకు కుల గణన పై సర్వే చేసి పూర్తి చేశామని తెలిపారు.రాష్ట్రంలో ఎస్సీల్లోని 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి రిజర్వేషన్లను వర్గీకరించాలని జస్టిస్ అక్తర్ కమిషన్ నివేదిక సమర్పించింది.వర్గీకరణపై తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.ఈ సందర్భంగా కూడ చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ...రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి,విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు.గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం,సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని,ఏకసభ్య కమిషన్ ఎస్సీ ల్లోని 59 ఉపకులాలను 3 గ్రూపులుగా విభజించి 1:9:5 నిష్పత్తిలో రిజర్వేషన్లను అమలు చేస్తుందన్నారు.

# కోరుట్లలో కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



కోరుట్ల పట్టణంలో శనివారం రోజున కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యరి "అల్ఫోర్స్" వి. నరేందర్ రెడ్డి ప్రచారం యొక్క పోస్టర్ కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వి.ఎన్.ఆర్ టీం సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, ఉజ్వల్ కుమార్,వంశి లు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వుట్కూరు నరేందర్ రెడ్డి కి సంపూర్ణ మద్దతు ప్రకటించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మాజీ జడ్పీటీసీ కొంతం రాజు, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిట్యాల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట డివిజన్ లోని రైస్ మిల్లులను తనిఖి చేసిన సివిల్ సప్లయ్ శాఖా బృందం


ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



సివిల్ సప్లయ్ శాఖా ఆదేశానుసారం శ్రీ. దేవేందర్ సింగ్ చౌహాన్, ఐపీఎస్ కమిషనర్ అండ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాను ప్రకారం , సివిల్ సప్లై అండ్ విజిలెన్స్ అండ్ టాస్క్ ఫోర్స్ శశిధర్ రాజ్ రిటైర్డ్ ఎస్పి గారి అధ్వర్యంలో నర్సంపేట డివిజన్ లోని రైస్ మిల్లులను సివిల్ సప్లయ్ శాఖా బృందం సభ్యులు అయిన ప్రభాకర్ ఓ ఎస్ డి , శ్రీధర్ ఓ ఎస్ డి, శ్రీధర్ రెడ్డి డి.ఎస్.పి, అను వారు కలిసి రైస్ మిల్లులను తనిఖి చేసి వారికి తగు సూచనలు చేసినారు, ఎవరైనా అవకతవకలకు పాల్పడితే వారిపై ఖటిన చర్యలు ఉంటాయని తెలియపర్చినారు.ఇట్టి తనిఖీల్లో నర్సంపేట ఇన్స్పెక్టర్ రమణమూర్తి దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ గారు నర్సంపేట ఎస్సైలు రవికుమార్ అరుణ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నవదంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన

టిపిసిసి సభ్యులు %డ% పిఎసిఎస్ చెర్మెన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారూ.
ప్రజాగొంతుక న్యూస్ ఫిబ్రవరి 08,కొండమల్లేపల్లి.




దూదిపాల కల్పన కొండల్ రెడ్డి గార్ల కుమార్తె వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు హైద్రాబాద్ లోని చంపపేట్ బాలాజీ నగర్ రోడ్డు మంద బాల రెడ్డి కన్వెన్షన్ హాల్ లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని,నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారూ.



# గ్రామ ప్రజలకు "ధ్యానం" పై అవగాహన

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఫిబ్రవరి 08:-

చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాలలో పెద్ద మారరు, వెల్లటూరు, చిన్నమార్,లలో గ్రామ ప్రజలకు ధ్యానం అంటే శాస మీద ధ్యాస అని ధ్యానం చేస్తే విముక్తి కలుగుతుందని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ధ్యానం సర్వరోగ నివారిణి! ధ్యానం సర్వరోగ నివారిణి అని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి, ద్యాన ప్రచారకర్త మునగాల ప్రవీణ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ గుండె జబ్బులు, బిపి, షుగర్, వ్యాధులను మోకాళ్ళ నొప్పులను ధ్యానం చేసి తగ్గించుకోవచ్చని వారు పేర్కొన్నారు. గ్రామాలలో ప్రజలకు ధ్యానం చేసే పద్ధతి పై శిక్షణ నిచ్చి అవగాహన కల్పించారు.నిత్యజీవితంలో అనేక సమస్యలతో సతమతమవుతూ ఎదుర్కొనే ఒత్తిడి నుంచి ధ్యానం చేసి బయట పడగలుగుతామని అనేక మానసిక రుగ్మతల నుంచి బయటపడతామని అన్నారు. శ్వాస మీద ధ్యాస అనే ధ్యానం చేసి తాము పొందిన అనేక శారీరిక మానసిక లాభాల గురించి ప్రజలకు వివరించారు.ధ్యానం చేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు.చిన్నప్పటినుంచి ధ్యానం చేస్తే భవిష్యత్తులో వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు బాలకృష్ణారెడ్డి, తిరుపతయ్య, ప్రవీణ్, కృష్ణ, మదిలేటి, రాజేశ్వరి, శైలజ, వెంకటలక్ష్మి, సుభద్ర, శోబిత, నౌసిక్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ను రెండో రాజధానిగా శాసనసభలో తీర్మానం చేయాలి

బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ 41వ డివిజన్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



వరంగల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమల్లో వేగం పెంచాలి రైతు భరోసా,వంటల బీమా పథకం,కొత్త రేషన్ కార్డులు,ఇండ్లు,ఇండ్ల స్థలాలు,పింఛన్ల పెంపు అమలుకు తక్షణం పూనుకోవాలి.వరంగల్ ను తెలంగాణ రాష్ట్రానికి రెండో రాజధానిగా చేయాలని శాసనసభలో తీర్మాణం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు,ఇతర హామీల విషయం ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనుకకు అన్న రీతిలో అమలవుతున్నాయని అన్నారు.తక్షణం అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందించాలని,పంటల బీమా పథకం,కొత్త రేషన్ కార్డులు,ఇండ్లు,ఇండ్ల స్థలాలు,పింఛన్ల పెంపు లాంటి హామీల అమలుకు తక్షణం పూనుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ,హామీల అమలు ఇలానే కొనసాగిస్తే ప్రజల్లో వ్యతిరేకత వచ్చే పరిస్థితి ఉన్నదని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అయితే ఆరోగ్యశ్రీ.రూ.10 లక్షలకు పెంచుతూ చేసిన హామీ,ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్న నేపథ్యంలో ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదని అన్నారు.200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,రూ.500 లకు గ్యాస్ సిలిండర్ హామీలు కొంతవరకు అమలవుతున్నా,పేదలందరికీ రేషన్ కార్డులు లేకపోవడం,పలు సాంకేతిక కారణాల నేపథ్యంలో ఈ హామీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడంలేదన్నారు.

# సీఎం సహాయనిది పేదలకు వరం ..వెంకటేశ్వర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు శనివారం మండలంలోని గాసిరాం తండాకు చెందిన మెగావత్ రమేష్ కు మంజూరైన 20 వేల రూపాయల చెక్కును అందజేశారు కార్యక్రమంలో ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు గణేష్ నాయక్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి

ప్రజా గొంతుక ఎలిగేడు/ఇరుగురాల ప్రశాంత్




రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో భాస్కరరావు అన్నారు శనివారం ఎలిగేడు మండల కేంద్రంలోని మంచినీటి బావులను పరిశీలించారు మిషన్ భగీరథ పైప్ లైన్లు లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు చేతి పంపులు రిపేర్లు ఉంటే వెంటనే చేయించి మంచినీటి సౌకర్యం కల్పించాలని సూచించారు వీరి వెంట ఎంపీ ఓ అరిఫ్ హుస్సేన్ గ్రిడ్ఏఈ సూర్య తేజ పంచాయతీ కార్యదర్శి అంజలీలు పాల్గొన్నారు




# సమాచార హక్కు చట్టం జిల్లా న్యాయ సలహాదారులుగా చేకూరి గణేష్ మాదిగ నియామకం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ ఫిబ్రవరి:08

నల్గొండ జిల్లా కేంద్రంలోని హెూటల్ సవేర లో సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్ సొసైటీ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రెండు దశాబ్దాలుగా వివిధ స్థాయిలలో సామాజిక అంశాల మీద పోరాటాలు చేసిన చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామానికి చెందిన చేకూరి గణేష్ మాదిగ ను సమాచార హక్కు చట్టం జిల్లా న్యాయ సలహాదారులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పటోళ్ల ప్రవీణ్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ సామాన్యుడి వజ్ర ఆయుధం సమాచార హక్కు చట్టం 2005 అని అవినీతి రహిత సమాజాన్ని నిర్మించే విధంగా అవినీతి అక్రమాలను బహిర్గతం చేస్తూ సామాన్య ప్రజలకు మేలు జరిగే విధంగా ఈ చట్టాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానని .ప్రభుత్వ నిధుల ఖర్చుల వివరాలు పథకాల అమలు మొదలగు ప్రతి సమాచారం తెలుసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా స్థాయి కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కొండ్ర మహేష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులు పాల్గొని పలువురు అభినందనలు తెలిపారు.

# గాడిద గుడ్డు అన్నారు... ఢిల్లీ ప్రజలు గుండు సున్నా ఇచ్చారు

మహేశ్వరం బిజెపి సీనియర్ నాయకులు, ప్రధాన కార్యదర్శి గొల్లూరి.శ్రీశైలం ఇకపై ఏ ఎన్నికలు అయినా మీరు అయ్యేది జీరోలే ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం - రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి విజయం తథ్యం మహేశ్వరం నియోజకవర్గంలో దౌర్జన్య రాజకీయాలకు చెక్ దేశ శుద్ధి తర్వాత ముందు మనసు శుద్ధి చేసుకోండి.. ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటికి ముందు కేంద్రం ఏమిచ్చింది గాడిద గుడ్డు అంటూ చౌకబారు విమర్శలు చేయగా దేశ రాజధాని ఢిల్లీలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుండుసున్న ఇచ్చారని ఇకపై ఏ ఎన్నికలు ఏ రాష్ట్రంలో ఏ ప్రాంతంలో జరిగిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని జీరో చేస్తారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహేశ్వరం ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు గొల్లూర్ శ్రీశైలం విమర్శించారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంపై మహేశ్వరం బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి గొల్లూరి శ్రీశైలం కీలక వ్యాఖ్యలు చేశారు.బీజేపీతోనే ఢిల్లీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో తెలంగాణ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేశారని అక్కడ కాంగ్రెస్ పరిస్థితి గుండు సున్నా అని అన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ సత్తా ఏంటో తెలుస్తోందని అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీకి గాడిదగుడ్డు వచ్చిందని ఎద్దేవా చేశారు. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఢిల్లీ ఫలితాలే పునరావృతం అవుతాయని పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని తెలిపారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధిష్టానానికి మైండ్ బ్లాక్ అయిందని జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని పేర్కొన్నారు. దేహశుద్ధి తర్వాత .. ముందు మనసు శుద్ధి చేసుకోండి..మహేశ్వరం రాజకీయాలు ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని అభివృద్ధి విషయంలో ప్రశ్నిస్తే దేహశుద్ధి అంటున్నారని ఇలాంటి దౌర్జన్య దుర్మార్గపు రాజకీయాలను ప్రజలు సహించాలని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రజలు బుద్ధి చెప్పినట్టే రాబోయే అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం నేర్పించబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల తలపొగురు దించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. జీరో పాలనలో పాలకులు ప్రజాభివృద్ధిలో గుండు సున్న చుట్టారని ఇక ఎప్పుడూ ఏ ఎన్నికలు అయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే ఇస్తారని అన్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాలను దిన శుద్ధి చేస్తాం అంటున్న నాయకులు ముందు పార్టీలో అంతర్గత శుద్ధి బహిర్గత శుద్ధి ఆ తరువాత వాక్ శుద్ధి చేయాలని దేహశుద్ధి చేయడం అందరికీ వస్తుందని ప్రతిపక్షాలను బెదిరించాలని చూస్తే ఎవరు ఊరుకునే ప్రసక్తే లేదని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఫైర్ అయ్యారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ దౌర్జన్య రాజకీయాలకు బిజెపి చెక్ పెడుతుందని హెచ్చరించారు..




# శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిని పరిశీలించిన జర్నలిస్టు నాయకులు

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 08 (ప్రజాగొంతుక):



శేరిలింగంపల్లి మండల పరిధిలోని జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన భూమిని శనివారం టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు నాయకులు పరిశీలించారు. జర్నలిస్టులకు కేటాయించిన ఇంటి స్థలంలో కొంతమంది అక్రమంగా ప్రవేశించి గది నిర్మాణం చేపడుతున్నారని తెలుసుకున్న జర్నలిస్టు నాయకులు శనివారం సదరు భూమిని పరిశీలించారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గారి కృషితో చందానగర్ లోని సర్వే నెంబరు 174 లో ఒక ఎకరా స్థలాన్ని గతంలోనే ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే. నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ చేతుల మీదుగా సదరు స్థలంలో జర్నలిస్టులు ఏడాది క్రితం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా శుక్రవారం ఓ వ్యక్తి సదరు స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి గదినిర్మానం చేపడుతున్నాడని తెలుసుకున్న టియుడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా,ప్రెస్ క్లబ్ నాయకులు వెనువెంటనే స్పందించి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి పనులను నిలుపుదల చేయించారు. ఈ మేరకు శనివారం ఉదయం స్థానికంగా పర్యటించి జర్నలిస్టుల ఇంటి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గారి సంకల్పంతో సంవత్సరం క్రితమే జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం చందానగర్ సర్వేనెంబర్ 174లో 1 ఎకరా స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందన్నారు. సదరు స్థలం చుట్టూ ఫెన్సింగ్, మట్టి ఫిల్లింగ్ పనులను సోమవారం నుండి అధికారికంగా చేపడుతామని తెలిపారు. ఈ విషయమై సంబంధిత అన్ని శాఖల అధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ళ విఠల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్, సీనియర్ జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణ, టెంజు గౌరవ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టెంజు అధ్యక్షుడు పి. సాగర్ గౌడ్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎండి.ఖదీర్,జర్నలిస్టులు సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# రిసెప్షన్ వేడుకలలో పాల్గొన్న... నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ :నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:08

నల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గం......నిడమనూరు మండలం ఊట్కూరు గ్రామం.....ఊట్కూరు గ్రామానికి చెందిన పాములూరి నాగార్జున చారి కుమారుడు భీష్మ చారి రిసెప్షన్ వేడుకలు కే ఎన్ ఆర్ గార్డెన్ ధర్వేశిపురం కనగల్ మండలం లో ఏర్పాటు చేయుట జరిగినది ఇట్టి వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.....నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీ తో పాటు. మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరి ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటి సత్యపాల్,అనుముల మండలం మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారులు ఆవుల పురుషోత్తం యాదవ్, మాజీ ఎంపీటీసీ నరేందర్, నర్సింగ్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు లో బీజేపీ విజయం

ప్రజా గొంతుక ఎలిగేడు/ ఇరువురాల ప్రశాంత్



ఢిల్లీ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 27 సంవత్సరాల అనంతరం భారీ మెజార్టీతో బిజెపి విజయం సాధించడం పై శనివారం ఎలిగేడు మండల కేంద్రంలో బిజెపి నాయకులు సంబరాలు చేసి టపాకాయలు పేల్చి సీట్లను పంపిణీ చేశారు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బిజెపి ప్రభుత్వా తీరును ఢిల్లీ ప్రజలు గ్రహించి డబల్ ఇంజన్ సర్కారు అయితేనే అభివృద్ధి జరుగుతుందని బిజెపికి పట్టం కట్టారని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నారాయణస్వామి గాదె రంజిత్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ వేణుగోపాల్ రెడ్డి రాయపాక మనోహర్ అమరగొండ గంగయ్య లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు

# అనేక అక్రమాలతో గెలిచిన బిజేపి

ఆమ్ఆద్మీపార్టీ విశ్లేషణ ఖమ్మం ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



గత రెండేళ్లుగా ఆమ్ఆద్మీపార్టీ పరిపాలనను డిల్లీ లో స్తంబింప చేయడం ద్వారా,రాజ్యాంగ సంస్థలు అయిన సిబిఐ,ఇడీ లను వాడుకొని , ఎన్నికల్లో అనేకరకాల అదికార దుర్వినియోగంతో డిల్లీ లో బిజెపి గెలిచిందని ఆమ్ఆద్మీపార్టీ ఖమ్మం పార్లమెంటు ఇన్చార్జి నల్లమోతు తిరుమల రావు, ఖమ్మం జిల్లా అద్యక్ష, ఉపాధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాస్ లు,ఆఫ్ మీడియా ఇన్చార్జి సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్ . మధిర ఇంచార్జి పుల్లారావు .సత్తుపల్లి ఇన్చార్జి ఎస్. డి .ఎల్ విజయ్ దళపతి. పత్రికా ప్రకటనలో తెలిపారు.గత రెండేళ్ళుగా బిజేపి ఆమ్ఆద్మీపార్టీ పై కుట్రపూరితంగామంత్రులు , ముఖ్యమంత్రి పై పెట్టిన అక్రమ కేసులు, దుష్ప్రచారం,ఎన్నికల ముందునుంచి పరిపాలన సాగకుండా చేసిన లెఫ్టినెంట్ గవర్నర్ అడుగడుగునా ఆప్ పరిపాలన సాపిగా సాగకుండా అడ్డుకోవడం,కేంద్రంలో అదికారంలో ఉన్న బిజేపి ఎన్నికల సంఘం తో సహా అనేక సంస్థలను వాడుకొని ,డబ్బును మంచినీళ్ళు లా ఖర్చు చేసినా ఓట్ల శాతం చూస్తే బిజేపి చావు తప్పికన్నులొట్ట పోయిగెలిచిందని ఆమ్ఆద్మీపార్టీ బావిస్తుంది.అనేక ఇబ్బందులు పెట్టినా, కాంగ్రెస్ పార్టీ సైంధవ పాత్ర నిర్వహించినా బిజేపి వ్యతిరేక పోరాటంలో ఆఫ్ నైతిక విజయం సాధించిందని వారు తెలిపారు.జాతీయ పార్టీగా ఆమ్ఆద్మీపార్టీ దేశవ్యాప్తంగా బిజెపి వ్యతిరేక రాజకీయాలకు కేంద్రమౌతుందనివారుతెలిపారు.డిల్లీఎన్నికల్లో ఆమ్ఆద్మీపార్టీ కి ఓట్లేసిన ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రాచకొండ లక్ష్మీనరసింహా స్వామికి ప్రత్యేక పూజలు


ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్




భీష్మ ఏకాదశి సందర్భంగా రాచకొండ ప్రాంతంలో ఉన్న అతి ప్రాచీన మైన రాచకొండ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో భక్తులచే స్వామీ వారికీ అభిషేకాలు జరుపబడినవి. ఈ యొక్క కార్యక్రమంలో రాచప్ప సమితి ప్రతినిధులు సూరపల్లి వెంకటేష్ కడారి అంజిరెడ్డి భత్తుల కృష్ణ కుమార్ గట్టు మల్లేష్ నందగిరి శేఖర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు విద్యా,ఉద్యోగ,రాజకీయ చట్టసభలలో 56శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్ ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



రాష్ట్రంలో జనగణనతో పాటు కులగణన చేయడం ద్వారా మొత్తం జనాభాలో బీసీ సమాజం 56 శాతం ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని,వెంటనే విద్యా,ఉద్యోగ,చట్టసభలలో,స్థానిక సంస్థలలో బీసీలకు 56 శాతం రిజర్వేషన్స్ కల్పించాలని,లేనియెడల బీసీ ఉద్యమం తీవ్రతరం చేస్తామని బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ డిమాండ్ చేశారు.బుధవారం రోజున హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన బీసీల ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో సైతం యుద్ధ ప్రాతిపదికన జన గణనతో పాటు కుల గణన చేపట్టి బీసీల జనాభాను తేల్చి ఆ మేరకు రాజకీయ రంగంలో,సంపదలో విద్యా,ఉద్యోగ,ఉపాధి రంగాలలో భాగస్వామ్యం కల్పించాలన్నారు.అలాగే బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి బీసీల యొక్క అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.పార్లమెంటు,అసెంబ్లీ స్థానాలలో,స్థానిక సంస్థలలో,నామినేటెడ్ పోస్టులలో 56 శాతం వెనుకబడిన తరగతులకు కేటాయించాలని పాలకులను డిమాండ్ చేశారు. చేతివృత్తుల వారుగా,శ్రామిక కులాలుగా దేశ సంపదను సృష్టిస్తున్న బ్యాక్ బోన్,బెస్ట్ క్లాస్,బ్యాక్ వర్డ్ క్లాస్ మాత్రమేనని తెలుపుతూ సంపద సృష్టికర్తలైన బహుజన శ్రామిక శక్తిని దోచుకునే పెట్టుబడిదారీ వ్యవస్థకు గోరి కట్టి అడుక్కునే స్థాయి నుండి శాసించే స్థాయికి బీసీ సమాజం పరిణామ క్రమం చెందుతుందన్నదన్నారు.బీసీ సంక్షేమం కొరకు బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించాలని,సబ్సిడీ రుణాలు వృత్తిదారులకు అందించాలని బిసి బంధు ఏర్పాటు చేసి 20 లక్షలు ఇవ్వాలని బీసీ భవనాలు అన్ని జిల్లాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు.

# ములకలపల్లి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్

అంతర్ పంటల సాగు ద్వారా రైతులకు లాభదాయక జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

ప్రజా గొంతుక ఫిబ్రవరి 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి





ములకలపల్లి మండలంలో రైతులు ఒకే పంట మీదే ఆధారపడకుండా అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.శనివారం నాడు ములకలపల్లి మండలంలో కలెక్టర్ పర్యటించారు.పర్యటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.ఈ పర్యటనలో భాగంగా ముందుగా ములకలపల్లి మండల పరిధిలో మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మట్టి ఇటుకల తో నిర్మించే ప్రహరీ గోడ పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు,సలహాలు తెలియజేశారు.ఈ ప్రహరీ గోడ నిర్మాణానికి స్థానికంగా మట్టితో తయారుచేసిన ఇటుకలను ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం పూసుగూడెం పంచాయతీ పాతూరు గ్రామంలో రైతు ఈదర మురళి.సాగు చేస్తున్నటువంటి ఫారాం పౌండ్ లో చేపల పెంపకాన్ని పరిశీలించి,ఇంకా ఫారాం పాండ్ అభివృద్ధి చెయ్యడానికి మరియు ఏ రకం చేపల పెంపకం ద్వారా ఎక్కువ ఆదాయం చేకూరుతుందో తగు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.రైతులు ఒక్క పంట పైనే ఆధారపడకుండా అంతర్ పంటగ చేపల పెంపకం,మునగ,నాటు కోళ్లు మరియు తేనెటీగల పెంపకం వంటివి సాగు చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు.ఈ అంతర్ పంటల సాగుకు ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంట వేసుకున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు సబ్సిడీలు అందుతాయని అదేవిధంగా పంట చేనులో ఫారం ఫాండ్ ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా తీయడం జరుగుతుందని.ఈ ఫారం పాండ్ లో రైతులు చేపల పెంపకం చేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని తెలియజేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవో రేవతి ఎం పి ఓ లక్ష్మయ్య ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్ పీ ఆర్ ఏఇ సురేష్ ఆర్ ఐ బద్రునాయక్ పంచాయతీ కార్యదర్శి రవి మరియు మండలంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గండి మైసమ్మ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ సంబరాలు



## ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

భారతీయ జనతా పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి ముఖ్య అతిధిగా ఢిల్లీలో బీజేపీ విజయడంకా మోగించిన సందర్భంగా గండిమైసమ్మ చౌరస్తాలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకుని విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ...దేశంలో ఏ రాష్ట్ర%శీ% లో ఎలక్షన్ పెట్టిన మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఛత్తిస్గడ్ రాజస్థాన్ హర్యానా ఢిల్లీ ఇలా ప్రతి రాష్ట్రం లో మోడీ పాలనకు పట్టం కడుతున్నారంటే ప్రధాని చేపడుతున్న అనేక సంక్షేమ పతకాలు దేశ భద్రత మొన్న పెట్టిన జన రంజకమైన బడ్జెట్ మధ్యతరగతి పది లక్షల లోపు ఇన్కమ్ టాక్స్ మాఫీ చేసిన సందర్భంగా ముందుగా నరేంద్ర మోడీగారి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు శ్యాంరావ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ మల్లేష్ యాదవ్,బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ,శ్రీశైలం యాదవ్,సీనియర్ నాయకులు ఎస్ సత్యనారాయణ రెడ్డి,సత్తిరెడ్డి, ఆకుల మల్లేష్,పిట్ల లక్ష్మణ్,మేడోజు రమేష్ చారి, యువమోర్చ కన్వినర్ ఆకుల విజయ్,ఎస్టీ మోర్చా నాయకులు ఎం వెంకటేష్ నాయక్, సోషల్ మీడియా కన్వినర్ భానుప్రసాద్ గౌడ్, యశ్వంత్ రెడ్డి, అనిల్, జీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు ఢిల్లీ బీజేపీ విజయోత్సవ బౌరంపేట్ సంబరాలలో మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ మంగమ్మ,జీఎస్ ఆర్ నర్సింహా చారి,డి సీతారాంరెడ్డి,ఎస్ సత్తిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి,కొమ్ము ప్రశాంత్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీలో బిజెపిగెలుపు... మహ్మదాబాద్ లోసంబరాలు

మహమ్మదాబాద్ ఫిబ్రవరి 8 ప్రజా గొంతుక న్యూస్





దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ భారీ మెజారిటీ సీట్లు సాధించుకుని ప్రభుత్వం ఏర్పాటు చేయ ఉండడంతో శనివారం నాడు మహమ్మదాబాద్ మండలబిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు మూస నరసింహ ఆధ్వర్యంలో కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు చేసుకున్నారు అనంతరం. మండల అధ్యక్షులు మూస నరసింహ మాట్లాడుతూ దేశంలో మోడీకి ఎదురేలేదని, ఢిల్లీలో చీపుర్ ను చించేసి, చేతిని విరగ్గొట్టి కమలం పువ్వు విరబూసిందని రాబోవు రోజులలో తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని అన్నారు. అలాగే ప్రతి బిజెపి కార్యకర్త సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు మంచి ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కుర్వ కృష్ణ, మండల కార్యదర్శులు కాశీనాథ్, పవన్ కుమార్, నాయకులు ఈశ్వర్, రమేష్, రాజు, నవీన్ కుమార్, అనిల్ కుమార్, కేశవులు, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు

# గ్రామస్థాయి డిజిటల్ హెల్త్ సెంటర్

## - ఆరోగ్యమిత్ర అంకుర సంస్థతో ముందడుగు...



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్ : నల్లగొండ జిల్లా: ఫిబ్రవరి:08 నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం గ్రామీణ ప్రాంతంలోని మహిళల ఆరోగ్యాం పట్ల అవగాహణ కల్పించేందుకై అలాగే వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు ఆరోగ్య మిత్ర హెల్త్ కేర్ స్టార్టప్ సంస్థ ద్వారా చేపట్టే కార్యక్రమం అభినందనియమని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై.శేఖర రెడ్డి ఈ సందర్భంగ ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమం నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీటీడీ ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన మినీ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తదనంతరం వారికి సర్టిఫికెట్లను అందించడం జరిగిందని ఈ సర్టిఫికెట్లు పొందిన వారు ఆయా గ్రామాలలోని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు అనారోగ్య సమస్యలపై సలహాలు సూచనలు చేస్తూ వారికి సహాయ సహకారాలు అందించడానికి ఎంతగానో ఉపయోగపడతారని తెలియజేయడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆరోగ్య సమస్యలకు సంబంధించిన ప్రభుత్వం అందించే పలు పథకాలను వివరించి వారికి సహకారం అందించడానికి సహకరిస్తారని దీని మూలంగా గ్రామాలలోని పేదలకు ఆర్థిక భారం తగ్గటంతో పాటుగా సరైన సమయంలో సరైన సమాచారం అందించడానికి ఎంతగానో ఉపయోగపడతారని తెలియజేయడం జరిగింది. అలాగే పలు అనారోగ్య సమస్యలపై బాధపడే వారికి సంబంధిత డాక్టర్లకు ఆన్లైన్ల ద్వారా అపాయింట్మెంట్ నమోదు చేసి సమస్యను సత్వరమే పరిష్కరించడానికి ఎంతగానో ఉపయోగపడతారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిటల్ హెల్త్ కేర్ స్టార్ట్ అప్ సీఈఓ డాక్టర్ భారి నరేష్, ఆరోగ్య మిత్ర డైరెక్టర్ వింజం సతీష్, డిపిఎం అరుణ్ కుమార్, డెవలప్ మెంట్ ఆఫీసర్ సీతారామరాజు, దేవులపల్లి పద్మ, ఎస్ ఎస్ ముఖేష్, ఆరోగ్యం మిత్ర శిక్షణ పొందిన సభ్యులతో పాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.



# ప్రధాని మోడీపై విశ్వాసంతోనే ఢిల్లీలో భాజపా గెలుపు

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఢిల్లీలో బీజేపీ గెలుపుతో సూర్యాపేట లో ఘనంగా సంబరాలు ప్రజా న్యూస్, (ఫిబ్రవరి 8) సూర్యాపేట :





ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై విశ్వాసంతోనే భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో విజయదుందుభి మోగించిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణా సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీపై విశ్వాసం ఉంచి బీజేపీని గెలిపించారని అన్నారు. దేశంలో గత పదేళ్లుగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలే గెలిపించాయని అన్నారు. రెండు పర్యాయాలుగా పని చేసిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వం లోని ఆమ్ ఆద్మీ పార్టీ మద్యం కుంభకోణంలో ఇరుక్కోవడంతో అక్కడి ప్రజలు బిజెపికి పట్టం కట్టారని తెలిపారు . దేశంలో బిజెపికి పోటీ లేదని మరోసారి రుజువైందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ దేశంలో బలహీనమైతుందన్న విషయం మరోసారి బహిర్గతమైందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోతుందని అన్నారు.ప్రజలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని అన్నారు.కేవలం ఒక సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజల్లో పూర్తిస్థాయిలో వ్యతిరేకత వచ్చిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి ఆబిద్, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, జిల్లా అధికార ప్రతినిధి పల్సా మల్సూర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సంధ్యాల సైదులు, తాళ్లపల్లి మధు, మాధవరపు అనిల్, మాజీ కౌన్సిలర్ గోగుల రమేష్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు పందిరి రాంరెడ్డి, ఉప్పు శ్రీనివాస్, రాపర్తి వెంకన్న, పేర్వాల లక్ష్మణరావు, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు నెమ్మది నరేష్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గుండగాని జానీ గౌడ్, జిల్లా నాయకులు కోడి లింగయ్య, బండపల్లి శ్రీనివాస్, నూకల శైలేందర్, వాంకుడోత్ శ్రీనివాస్, పంతంగి సాలయ్య, పిడమర్తి నాగేశ్వరి, పెంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, చిన్నరామచర్ల గ్రామానికి చెందిన పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి నీతెలంగాణ మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి సునీత రావు చేతుల మీదుగా ఆర్డర్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా పిన్నింటి కావ్య శ్రీ రెడ్డి మాట్లాడుతూ ఈ పదవి రావడానికి సహకరించిన స్టేట్ కోఆర్డినేటర్ శ్రీమతి నీలం పద్మక్క కి ,జనగామ జిల్లా మహిళ అధ్యక్షురాలు శ్రీమతి బడికే ఇందిరాకి హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో పార్టీ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. మహిళల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ సందర్భంగా నియమితమైన తర్వాత జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలియజేశారు.



# గోపాల్ నగర్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డ

## గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామంలో జనగామ డి సి సి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ,మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్ ఆధ్వర్యంలో పార్టీ సన్నాక సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎవరికి అవకాశం కల్పించిన ఏ రిజర్వేషన్ వచ్చిన, గెలుపు మాత్రం కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు ఘనపురం నాగేష్ మాట్లాడుతూ గత ఎన్నికలలో గోపాల్ నగర్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డగా నిలిచింది అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ పార్టీకి అడ్డగా గోపాల్ నగర్ నిలుస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు నేరుగా అందజేసి ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలు అందే విధంగా రూపకల్పన చేసిందని, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా కోడవటూర్ డైరెక్టర్ గా నియమితమైన వల్లాల సత్యనారాయణ ను, గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ చింతల కరుణాకర్ ల ను కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వద్ది ఎల్లయ్య, యూత్ అధ్యక్షుడు నీల నవీన్ ,గంగరబోయిన ఐలయ్య అనిల్ రెడ్డి, పిట్టల రాములు, కళ్యాణ్ రామ్, సిరుపాటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ కోటపై వికసించిన కమలం



ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/ఫిబ్రవరి 08:-మండలంలోని అమ్మాయి పల్లి గ్రామంలో ఢిల్లీలో బిజెపి పార్టీ పూర్తి అధిక్యంతో గెలవటంతో గ్రామ ప్రజలు టపాసులు పేలుస్తూ విజయోస్తవ సంబరాలు చేసుకున్నారు. గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు కోళ్ళ మాట్లాడుతూ ఢిల్లీలో అత్యధిక మెజార్టీతో భారతీయ జనతా పార్టీని గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి వస్తుందని, ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి, ఢిల్లీలో ఒక సీటు కూడా రాకపోవడం ఆ పార్టీపై ప్రజలకు ఉన్న అసహనం తెలంగాణలో ఇచ్చిన ఆరు పథకాలలో ఏ ఒక్క పథకం కూడా సామాన్యునికి అందకపోవడం సిగ్గుచేటని గ్రామ సభల పేరుతో ప్రజలను స్థానిక ఎన్నికల కోసం మభ్యపెట్టారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి పార్టీ అధికారం లోకి వస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు. ప్రజలకు ఉచితాల పేరిట గాలం వేయకుండా, ప్రజలను మోసం చేయకుండా ప్రజల జీవనోపాదిని, కొనుగోలు శక్తిని పెంచుతున్న బిజెపి పార్టీని, బిజెపి నాయకత్వన్ని గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు కోళ్ళ పొగిడారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువత, బిజేపీ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపిగెలుపు...
## మద్దికుంట లో సంబారాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి. రామారెడ్డి. కరుణాకర్. కామారెడ్డి జిల్లా. 08/02/2025దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ భారీ మెజారిటీ సీట్లు సాధించుకుని ప్రభుత్వం ఏర్పాటు చేయ ఉండడంతో మద్దికుంట బి జెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.



బిజెపి గ్రామ అధ్యక్షుడు ముత్యాల రాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు చేసుకున్నారు అనంతరం. దేశంలో మోడీకి ఎదురేలేదని, ఢిల్లీలో చీపుర్ ను చించేసి, చేతిని విరగ్గొట్టి కమలం పువ్వు విరబూసిందని రాబోవు రోజులలో తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని అన్నారు. అలాగే ప్రతి బిజెపి కార్యకర్త సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు మంచి ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి సెంటర్ లో అక్షరాభ్యాసం కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం గోవిందాపురం ఏ అంగన్వాడీ సెంటర్ 2 లో గ్రామ నికి చెందిన దామాల శ్రీనివాస్ శ్రీలత దంపతుల కూమారడు శ్రీ నిరజ్ కు అంగన్వాడీ సూపర్వైజర్ సుజాత గారు తో అక్షరాభ్యాసం చేయించారు ఈ కార్యక్రమం లో యం పి పి ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రశాంత్ సార్ అంగన్వాడీ టీచర్లు ఇస్రం నాగేంద్రమ్మ మరియు అంగన్వాడీ సెంటర్ 1 టిచర్ బాగం లక్ష్మి ఆశ కార్యకార్త ఇస్రం దేవమణీ డ్వాక్రా మహిళలు గ్రామ పెద్దలు సాతుపాటి కాలేబు బడుగు గోపయ్య బొబ్బిళ్ళ బ్రహ్మయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది దారా సురేష్ పాల్గొన్నారు అక్షరాభ్యాసం అనంతరం దామాల శ్రీనివాస్ శ్రీలత శ్రీ నిరజ్ లు అంగన్వాడీ పిల్లలకు బహుమతి గా కుర్చోవడానికి చాప పలకలు స్వీట్లు అందించారు.







## ఆటో డ్రైవర్ కుటుంబానికి బియ్యం అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో గత కొన్ని రోజుల క్రితం గుండెపోటు తో మరణించిన గుంటుపల్లి శ్రీనివాస్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అముర వేణు పరామర్శించి ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యాన్ని నింపారు అనంతరం తన వంతు సహాయ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు పస్తం ఐలయ్య, తవిటి భాస్కర్ ,రవి, భాస్కర్, నవీన్ పాల్గొనడం జరిగింది.

## బేగంపేట్ డివిజన్ మహిళ అధ్యక్షురాలిగా మాధవి..

బేగంపేట్ (హైదరాబాద్), ప్రజా గొంతుక న్యూస్: బేగంపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలిగా ఎస్.మాధవి ఎన్నికైనట్లు జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అల్క లంబ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షురాలు కవిత, సనత్ నగర్ నియోజకవర్గం




కాంటెస్ట్ ఎమ్మెల్యే, ఏఐసిసి సభ్యులు కోట నీలిమ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్థానిక ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు, పార్టీ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. మహిళల అభివృద్ధి కొరకు పాటుపడతానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా తాము అధ్యక్షురాలిగా ఎన్నికవ్వడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.





## చీపురు గుర్తు ను ఊడ్చేసిన ఢిల్లీ ఓటర్లు

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా చర్ల మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు నూపా రమేష్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు మిఠాయిలు పంచడం జరిగింది.ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిట్రగుంట క్రాంతికుమార్,జిల్లా కౌన్సిల్ మెంబర్ మహ్మద్ పహీంలు మాట్లాడుతూ,అవినీతి కి చిరునామాగామారిన ఆప్ కు,కేజ్రీవాల్ కు ఢిల్లీ ప్రజలు తమ ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పారని అన్నారు.ఎన్ని ఉచిత హామీలు ఇచ్చిన ప్రజలు నమ్మలేదని,కేజ్రీవాల్ అవినీతి ని, ఉచిత హామీలను వారి చీపురు తోనే ఊడ్చి మూలన పెట్టారని అన్నారు.అవినీతికి పాల్పడే ప్రభుత్వాలు ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పుతో మేలుకోవాలని, ఇది ఒక హెచ్చరిక అని తెలిపారు. నరేంద్ర మోదీ పై,అలాగే భారతీయ జనతా పార్టీ పాలనపై నమ్మకం తో గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.ఇక కాంగ్రెస్ విషయానికి వస్తే వరుసగా మూడో సారి సున్నా తో వారి ఖాతా తెరవకుండానే హ్యాట్రిక్ సాధించి ప్రజలలో విశ్వాసం కోల్పోయిన అతిపెద్ద పార్టీ అని,త్వరలో కాంగ్రెస్ పార్టీ చరిత్రలో కలసిపోవడం ఖాయమని అన్నారు. తెలంగాణలో రానున్న ఏ ఎన్నికలలో అయినా భారతీయ జనతా పార్టీ సత్తా చాటుతుందని,అలాగే పై బీజేపీ జెండా ఎగరుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో.ఎండీ పహీం,నక్క కన్నయ్య,పుగాకు పూర్ణ చందు, గుమ్మల వేణు,సీనియర్ నాయకులు సాధం లోకనాధం.ముత్తారం రత్తయ్య, రమణ,సిరిపురపు రాఘవులు,పాశిగంటి సంతోష్,గంజి వెంకట్రావు,కొండేటి చంద్ర శేఖర్,చిడెం గోపి. ముత్తారం శీను,మధు,విశ్వనాధం,మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.



### ఎదుల బంధం ముత్యాలమ్మ జాతరకు వేళాయె
### -ముత్యాలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలిచిన తుడుందేబ్బ జిల్లా అధ్యక్షుడు జేక శేఖర్

ప్రజాగొంతుక: ఫిబ్రవరి 08 :కోటపల్లి కోటపల్లి మండలం ఎదులబంధం గ్రామంలో ఈ నెల 9,10 తేదీలలో జరిగే జాతర ఏర్పాట్లు ను ఆదివాసీ నాయకపోడ్ పూజారులు జేక లచ్చయ్య, రాజమల్లు తో కలిసి తుడుందేబ్బ జిల్లా అధ్యక్షుడు జేక శేఖర్ పరిశీలించారు. ఆదివారం పారిపల్లి లో ఉన్న గోదావరి నదికి అమ్మవార్లను తీసుకెళ్ళి గంగా జలం తో స్నానాలు ఆచరించి ఆదివారం రాత్రి మదునపోచమ్మ బోనాలు 10 తేదీ సోమవారం లక్ష్మీ దేవర బోనాలు ముత్యాలమ్మ జాతర నిర్వహించడం జరుగుతుందని, కావున అధిక సంఖ్యలో భక్తులు వచ్చి జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సునీత....



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:ఓదెల మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో నూతన తహసీల్దార్ సునీత పదివి బాధ్యతలు చేపట్టారు. పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో భూమి కొనుగోలు డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన బదిలీల్లో భాగంగా కలెక్టర్ కార్యాలయం నుండి ఓదెల తహసీల్దార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఓదెల తహసీల్దార్ కార్యాలయంలో పదివి బాధ్యతలు స్వీకరించారు.